జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 6 సంచిక 339 | హైదరాబాద్, మార్చి 1, బుధవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# ప్లీనరీ ఫోకస్ బీజేపీపైనే !



రాయ్‌పూర్ : రాయ్‌పూర్‌లో జరిగిన కాంగ్రెస్ ప్లీనరీ కేంద్రంలో బీజేపీని ఓడించేందుకు, 2024 ఎన్నికల్లో నిలిచేందుకు కొన్ని స్పష్టమైన లక్ష్యాలను, రూట్ మ్యాప్‌లను సిద్ధం చేసినట్లుగా కనిపించింది. అయితే 2018లో జరిగిన కాంగ్రెస్ ప్లీనరీ కూడా ఇదే తరహాలో జరిగింది. ప్రజలు విసిగిపోయారని, బీజేపీ సులువుగా ఓడిపోతుందని, కాంగ్రెస్ గెలుస్తుందని ఆశించారు. కానీ 2019 ఫలితాలు భిన్నంగా వచ్చాయి. 544 ఎంపీల్లో 300 మంది ఎంపీ స్థానాలను బీజేపీ గెలుచుకున్నది. కాంగ్రెస్? అధికారంలోకి వస్తే చేయబోయే కొన్ని నిర్దిష్ట విషయాలు వెల్లడించినప్పటికీ, నరేంద్ర మోడీని ఓడించడమే ప్రాథమిక ఇతివృత్తంగా నిన్నటి కాంగ్రెస్? ప్లీనరీ నడిచింది.

దేశంలో నిరుద్యోగం బాగా ఉందని, శాంతిభద్రతలు దెబ్బతిన్నాయని, సామాజిక విభజనలు ఉన్నాయని ప్లీనరీ పేర్కొంది. దీంతోపాటు పొత్తులు, ప్రతిపక్షాల ఐక్యతపై కూడా ప్లీనరీ దృష్టి పెట్టింది. తమకు మెజారిటీ రాదని, ప్రతిపక్షాల ఐక్యత మాత్రమే బీజేపీని ఓడించగలదని కాంగ్రెస్ బహిరంగంగా అంగీకరించింది. ప్రతిపక్షానికి నాయకత్వం వహించేంత పెద్దది కాంగ్రెస్? మాత్రమేనని, ప్రతిపక్షాలన్నింటినీ ఏకం చేసేందుకు కృషి చేయనున్నట్లు తెలిపింది. గాంధీల కుటుంబాన్ని పొగుడుతూ, అందరినీ విస్మరిస్తూ ఎన్నో ప్రసంగాలు జరిగాయి. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు విశేషమైన ఆదరణ వచ్చిందని, 130 రోజులు పాదయాత్ర చేసి రాహుల్ గాంధీ మునిగిపోతున్న కాంగ్రెస్‌కు పునర్జీవం పోశారని ప్లీనరీ పేర్కొంది. ఇలాంటి భజనపరులే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి ఎన్నికలను కూడా నిలిపివేశారు. దీంతో ప్లీనరీలో కాంగ్రెస్‌కు శక్తినిచ్చే గొప్ప అవకాశం పోయినట్లయింది.

## ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ...
# నిందితులకు బెయిల్




ఢిల్లీ : ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఐదుగురు నిందితులకు బెయిల్ మంజూరయ్యింది. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్ట్ ముత్తా గౌతమ్, అరుణ్ రాంచంద్రన్, సమీర్ మహేంద్రు, కుల్దీప్ సింగ్, నరేంద్ర సింగ్‌లకు న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. లిక్కర్ స్కాం కేసులో అరెస్టయిన సమీర్ మహేంద్రు ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నాడు.

ఇదే కేసులో ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాను సీబీఐ ఆదివారం అరెస్ట్ చేసింది. తన అరెస్ట్ పై ఇవాళ సుప్రీంను ఆశ్రయించిన సిసోడియాకు నిరాశే ఎదురైంది. ఆయన దాఖలు చేసిన పిటిషన్ ను కొట్టేసిన సుప్రీం.. ఢిల్లీ హైకోర్ట్ కు వెళ్లాలని సిసోడియాకు సూచించింది.

# రేవంత్ రెడ్డిపై కోడిగుడ్లు, టమాటాలతో దాడి



హైదరాబాద్::హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా భూపాలపల్లిలో పట్టణంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్నర్ మీటింగ్?కు బీఆర్ఎస్ నేతలు అడ్డు తగిలే ప్రయత్నం చేశారు. రేవంత్ రెడ్డి ప్రసంగిస్తుండగా...బీఆర్ఎస్ కార్యకర్తలు కోడిగుడ్లు, టమాటాలతో దాడి చేశారు. ఓ వైపు రేవంత్ రెడ్డి మాట్లాడుతుండగానే..మరోవైపు బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ కండువాలు కప్పుకుని టమాటాలు, కోడిగుడ్లు విసిరారు. దీంతో సభాస్థలి వద్ద ఉద్రిక్తత నెలకొంది.

రేవంత్ ప్రసంగాన్ని అడ్డుకునేందుకు బీఆర్ఎస్ నేతలు స్థానిక ఊర్వశీ థియేటర్లోకి భారీగా చేరుకున్నారు. ఇరు వర్గాల మధ్య దాడి జరిగే అవకాశం ఉందని తెలియడంతో పోలీసులు అక్కడికి భారీగా చేరుకున్నారు. కొందరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసిన పోలీసులు ఊర్వశీ థియేటర్ కు తాళం వేశారు.

## తెలంగాణలో పీక్ స్టేజీకి విద్యుత్ వినియోగం..
# 14794 మెగావాట్ల గరిష్ట విద్యుత్ నమోదు



హైదరాబాద్: : తెలంగాణలో విద్యుత్ వినియోగం రోజు రోజుకు పెరుగుతోంది. మంగళవారం మధ్యాహ్నం 12 గంటల వరకు 14794 మెగావాట్ల వినియోగం కావడంతో.. ఇది రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక విద్యుత్ డిమాండ్‌గా నమోదైంది. రాష్ట్ర విభజనకు ముందు విద్యుత్ డిమాండ్ 6666 మెగావాట్లు మాత్రమే ఉంటే.. ఇప్పుడు 15 వేల మెగావాట్ల పైగా విద్యుత్ వినియోగానికి దగ్గర్లో ఉన్నది. రాష్ట్ర విభజన తర్వాత గృహ విద్యుత్ కనెక్షన్లతో పాటు వ్యవసాయ కనెక్షన్లు కూడా భారీగానే పెరగడంతో విద్యుత్ వినియోగం ప్రతి ఏటా పెరుగుతూ వస్తోంది. గత ఏడాది ఇదే సమయంలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 12996 మెగావాట్లు వినియోగమైనట్లు నమోదైంది. ఈ విద్యుత్ డిమాండ్ భవిష్యత్‌లో మరింత పెరిగే అవకాశం ఉందని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు అభిప్రాయపడుతున్నారు. సోమవారం మధ్యాహ్నం వరకు 14501 మెగావాట్ల విద్యుత్ వినియోగమైంది.

అంటే ఒక్క రోజు వ్యవధిలోనే 273 మెగావాట్ల వినియోగం పెరిగింది. గత ఏడాది మార్చి నెలలో 14160 మెగావాట్ల అత్యధిక విద్యుత్ వాడకం జరిగింది. అయితే ఈ సారి మాత్రం డిసెంబర్‌లోనే మార్చి డిమాండ్‌ను అధిగమించి 14160 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరిగింది. అంటే గత మూడు నెలల నుంచే విద్యుత్ డిమాండ్ పెరుగుతూ వస్తోంది. అంటే ఈ వేసవికి సంబంధించి మరో రెండున్నర నెలల్లో దాదాపుగా 16000 మెగావాట్ల నుంచి 1700 మెగావాట్ల డిమాండ్‌కు చేరుకునే అవకాశం ఉందని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రంలో ఎంత విద్యుత్ డిమాండ్ వచ్చినా ఎలాంటి అంతరాయం లేకుండా వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని టీఎస్ జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు పేర్కొన్నారు.

మొత్తం విద్యుత్ వినియోగంలో దక్షిణాది రాష్ట్రాల్లో తమిళనాడు మొదటి స్థానంలో ఉండగా, తెలంగాణ రెండో స్థానాని ఆక్రమించుకున్నది. అదే వ్యవసాయ రంగానికి సంబంధించిన విద్యుత్ వినియోగానికి వచ్చే సరికి తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉన్నది. మొత్తం విద్యుత్ వినియోగంలో ఒక ఒక వ్యవసాయ రంగానికే 37 శాతం విద్యుత్ వాడకం జరుగుతోంది. దీన్ని బట్టి చూస్తే తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇస్తున్న విషయం స్పష్టమవుతోంది. రైతానికి 24 గంటల పాటు ఉచితంగా నాణ్యమైన కరెంటు ఇస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్రంలో సాగు విస్తీర్ణం పెరగడంతో పాటు రాష్ట్రంలో పరిశ్రమలు, సాఫ్ట్‌వేర్ ఆఫీసులు, పట్టణీకరణ వేగం పెరగడం వల్ల పెద్ద ఎత్తున గృహానిర్మాణాలు పెరగడంతో.. అంతే స్థాయిలో విద్యుత్ వినియోగం కూడా పెరుగుతూ వస్తోంది.

రాష్ట్ర వ్యాప్తంగా 26 లక్షలకు పైగా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. రాష్ట్ర వ్యాస్తంగా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు 26 లక్షల 22 వేల 465 వరకు ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో వాటి సంఖ్య 18 లక్షల 44 వేల 116 మాత్రమే ఉన్నాయి. ఈ ఎనిమిదేళ్ల కాలంలో వ్యవసాయ కనెక్షన్ల సంఖ్య 42 శాతం వరకు పెరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయానికి 7 నుంచి 9 గంటల వరకే విద్యుత్ సరఫరా ఉండేదని, ఇప్పుడు 24 గంటల పాటు ఉచితంగా నాణ్యమైన కరెంట్ అందిస్తున్న విషయాన్ని సంబంధిత అధికారులు గుర్తు చేస్తున్నారు.

## గ్రూప్ 2 పరీక్ష తేదీల ప్రకటన

హైదరాబాద్ : తెలంగాణలో గ్రూప్ 2 పరీక్ష తేదీలను టీఎస్?పీఎస్సీ ప్రకటించింది. ఆగష్టు 29, 30 తేదీలలో గ్రూప్ 2 పరీక్ష జరగనుంది.

మొత్తం 783 పోస్టులకుగానూ రాష్ట్ర



వ్యాప్తంగా.. 5,51,943 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.

ఇక పరీక్షకు వారం రోజుల ముందే హాల్ టికెట్లను టీఎస్?పీఎస్సీ అధికారిక వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచుతామని అధికారులు తెలిపారు.

ఈ ఏడాది జనవరి 18 నుంచి ఆన్ లైన్ దరఖాస్తులు ప్రారంభం కాగా.. చివరి మూడు రోజుల్లోనూ ఎక్కువ దరఖాస్తులు వచ్చాయని అధికారులు వెల్లడించారు.

# ఇద్దరు ఆప్ మంత్రులు రాజీనామా..కేజ్రీవాల్ ఆమోదం



ఢిల్లీ: ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా పదవికి రాజీనామా చేశారు. ఆయనతో పాటు మరో మంత్రి సత్యేంద్ర జైన్ సైతం పదవిని వదులుకున్నారు. వారిద్దరి రాజీనామాలను సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆమోదించారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో మనీష్ సిసోడియాను సీబీఐ అరెస్ట్ చేయగా.. మనీలాండరింగ్ కేసులో సత్యేంద్ర జైన్ గత 9 నెలలుగా జైలులోనే ఉన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులు కేజ్రీవాల్ కేబినెట్లో ఎందుకున్నారంటూ బీజేపీ విమర్శల నేపథ్యంలో ఇద్దరు మంత్రులు రాజీనామా చేయడం విశేషం. తాజా పరిణామాల నేపథ్యంలో త్వరలోనే ఢిల్లీ కేబినెట్ పునర్వ్యవస్థీకరించే అవకాశముంది.

# నేడు కామారెడ్డి జిల్లాలో సీఎం కేసీఆర్ పర్యటన



కామారెడ్డి : ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ బుధవారం కామారెడ్డి జిల్లాలో పర్యటించనున్నారు. బాన్సువాడ నియోజకవర్గంలోని బీర్కుర్ మండలం తిమ్మాపూర్ లో తెలంగాణ తిరుపతి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలకు హాజరవుతారని సీఎం కార్యాలయ అధికారులు కామారెడ్డి జిల్లా అధికారులకు సమాచారం పంపారు.

సీఎం రేపు ఉదయం 10 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి హెలికాప్టర్‌లో బయలు దేరి ఉదయం 10.40 గంటలకు బాన్సువాడకు చేరుకుంటారని వివరించారు. అనంతరం అక్కడి నుంచి రోడ్డు మార్గంలో తిమ్మాపూర్‌లోని తిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకుని శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో కేసీఆర్ పాల్గొంటారని వెల్లడించారు.

## మాస్టర్ కీ టీవీ ఛానల్

ప్రస్తుతము తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ చానల్స్ అన్నీ మూడు పొలిటికల్ పార్టీలకు, మూడు కులాలకు పరిమితమై ఉన్నాయి. వారు వారి పార్టీలకు, కులాలకు అనుకూలమైన వార్తలను మాత్రమే ప్రసారం చేస్తున్నారు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ఛానల్ ద్వారా ప్రసారం చేసే ఉద్దేశంతో ఒక కొత్త స్కీమ్ ని ప్రవేశపెట్టాము.

టీవీ ఛానల్లో మీ వార్తలు రావాలనుకుంటున్నారా...

TS & AP రాష్ట్రాలలో ఉన్న ఉద్యోగస్తులు, ఉద్యోగ సంఘాలు, కుల సంఘాలు, వివిధ పార్టీలకు చెందిన కార్పొరేటర్లు, ప్రెసిడెంట్లు, ఎం.పీ.టీసీలు, జడ్పీటీసీలు, సోషల్ లీడర్స్, NGOs కు సంబంధించిన వ్యక్తులు / సంస్థల యొక్క వార్తలు, అభిప్రాయాలు, సమస్యలు చానల్ ద్వారా 100% ప్రసారం చేయబడును.

*లైవ్ డిస్కషన్ లో పాల్గొనే అవకాశం ఇవ్వబడును.*

*ప్రసారం చేసిన తర్వాత యూట్యూబ్ లింకు కూడా ఇవ్వబోతున్నాము.*

*వార్తలు పంపటానికి ఒక ప్రత్యేక టెలిగ్రామ్ నెంబర్ ని కూడా ఇస్తాము.*

వివరాలకు సంప్రదించండి.

Contact Numbers:

| | | |
|---|---|---|
| 1. T.Aruna Kumari | Shares Executive | 91549 58315 |
| 2. G.Vasundhara | Accounts | 91549 58314 |
| 3. G.Srinivasrao | Ap Incharge | 94415 03772 |
| 4. Sri Buran Prabhakar, | TS Incharge | 93479 70131 |
| 5. S.Venkateshwarlu, | Executive.TS reporters | 90521 16405 |

## వి. వి. పాట్ల భద్రతకు పటిష్టమైన చర్యలు

### జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 28 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లా కేంద్రంలోని ఈవిఎం గోదాములో వి.వి. పాట్ల భద్రతకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు



అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం తో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో వి.వి. పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వి.వి పాట్ల భద్రతకు పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టడం జరిగిందని, గోదాము సి.సి. కెమెరాల పర్యవేక్షణలో ఉండాలని, పూర్తి స్థాయిలో భద్రత చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. రాజేశ్వర్, ఆసిఫాబాద్ మండల తహసిల్దార్ రాంమోహన్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహార వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

ఆసిఫాబాద్ జిల్లా ఫిబ్రవరి 28 (ప్రజాపాలన,ప్రతినిది) : జిల్లాలో పోషకాహార లోపం, రక్తహీనత సమస్యలను నివారించేందుకు పోషకాహార వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమాఖ్య



పరిధిలో నిర్వహిస్తున్న అంజలి మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ ను పరిశీలించారు. గ్రూపు సభ్యులతో మిషనరీ ఉపయోగించు విధానం, జోవర్, రాగి లడ్డు తయారీ విధానాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు చిరుధాన్యాల వినియోగం వల్ల కలిగే లాభాలను తెలియజేసి ఉపయోగించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఎం.లు రామకృష్ణ, యాదగిరి, అన్నాజీ, ఏ.పి.ఎం. శ్రీనివాస్, సభ్యులు కృష్ణవేణి, సంగీత తదితరులు పాల్గొన్నారు.

## ఏపీజీబీ బ్యాంక్ ఖాతాదారులకు అవగాహన సదస్సు

బోనకల్, ఫిబ్రవరి 28, ప్రజా పాలన ప్రతినిధి: నాబార్డ్ వారి ఆర్థిక సహాయంతో కళాజాతర మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ



వికాస్ బ్యాంక్ ఆధ్వర్యంలో రావినూతల గ్రామంలో , బ్యాంకు ఖాతాదారులకు, లావాదేవీల గురించి, అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. బ్యాంకు మేనేజర్ బి సీతారామ రాములు మాట్లాడుతూ: ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమ యోజన(436), ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (20), అటల్ పింఛన్ యోజన, ప్రమాద బీమా ఇన్సూరెన్స్ గురించి, వ్యవసాయ లోన్స్, డ్వాక్రా మహిళల లోన్స్ చెల్లించుట గురించి తెలియజేశారు. డబ్బుల లావాదేవీల్లో ఆర్థిక నేరాలు జరగకుండా ఎలా ఉండాలో మ్యాజిక్ షో ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉపేందర్, గ్రామ దీపికలు కృష్ణకుమారి, శైలజ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ చూపిన ఆశయాలు ఆదర్శనీయం

### జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల బ్యూరో, ఫిబ్రవరి 28, ప్రజాపాలన: సంత్ సేవాలాల్ మహరాజ్ చూపిన ఆశయాలు ఆదర్శనీయమని, ప్రతి ఒక్కరు తమ నిత్య జీవితంలో ఆచరించదగిన అంశాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం సంత్ సేవాలాల్ మహరాజ్ 284వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తా నుండి ఎఫ్.సి.ఎ. కమ్యూనిటీ హాల్ వరకు సంప్రదాయ నృత్యాలతో ర్యాలీ నిర్వహించారు. ఎఫ్.సి.ఎ. కమ్యూనిటీ హాల్ ల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి.మధుసూదన్ నాయక్, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్యతో కలిసి హాజరయ్యారు. సంత్ సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ చూపిన మార్గం ఆదర్శనీయమని అన్నారు.

# మెడికల్ విద్యార్థిని డాక్టర్ ప్రీతిని ఆత్మహత్య చేసుకునే విధంగా ప్రేరేపించిన ప్రతి ఒక్కరిని శిక్షించాలని డిమాండ్ చేసిన ప్రముఖ హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి కురుమ

హైదరాబాద్ ఫిబ్రవరి 28 ప్రజా పాలన ప్రతినిధి మంగళవారం హైదరాబాదులో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక, లాయర్స్ ఫోరం పర్ సోషల్ జస్టిస్, బోయ హక్కుల పోరాట సమితి, మహిళా సంఘాల ఆధ్వర్యంలో మెడికల్ విద్యార్థిని డాక్టర్ ప్రీతి నీ ఆత్మహత్య చేసుకునే విధంగా ప్రేరేపించి నటువంటి వారిని వెంటనే శిక్షించాలని మరియు వారి ఆత్మకు శాంతి చేకూర్చే విధంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది నర్రి స్వామి కురుమ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం లభించి 76 సంవత్సరాలు పూర్తి అవుతున్న కూడా ఒక బడుగు బలహీన వర్గాల గిరిజన వర్గానికి చెందిన ఒక పేదింటి బిడ్డ ఉన్నతమైనటువంటి





విద్యను అభ్యసించి సమాజంలో డాక్టర్ కావాలనే కలలు నిజం చేసుకునే క్రమంలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటూ డాక్టర్గా పేరుగాంచాలని తన జీవితాన్ని లక్ష్యం దిశగా ప్రయాణిస్తున్న క్రమంలో సీనియర్లుగా తన యొక్క లక్ష్యానికి సపోర్ట్ చేసే విధంగా పనిచేయవలసింది పోయి ర్యాగింగ్ పేరుతో వారి యొక్క మాన ప్రాణాలు తీసుకునే విధంగా వ్యవస్థను తయారుచేసి వారిని ఇబ్బందులు పెట్టినటువంటి ప్రతి ఒక్కరిని చట్టపరంగా శిక్షించాలని వీలైనంత త్వరగా చట్టం ముందు నిలబెట్టి ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి కఠినమైనటువంటి శిక్షణ విధించి చట్టం పేదవాడికి ధనవంతులకు సమానంగానే పనిచేస్తుందని నిరూపించాలని ఆయన కోరారు . అదేవిధంగా ఒక సభ్య సమాజానికి ఒక పోలీసు వ్యవస్థ మీద న్యాయవ్యవస్థ పైన విస్తృతమైనటువంటి నమ్మకం కలగాలంటే ఇలాంటి సంఘటన జరిగిన వెంటనే దీని వెనుక ఎంత పెద్దవారు ఉన్నప్పటికీ కూడా వదలకుండా శిక్షలు పడేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో లాయర్స్ పోరంపర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ యాదవ్, బోయ హక్కుల పోరాట సమితి నాయకులు గోపి , యాదవ హక్కుల సంఘం నాయకులు జగదీష్ యాదవ్, సంఘం నాయకులు ప్రీతి గౌడ్, రాధా రాణి పుష్పలత, వెంకటేష్, మరియు మహిళా సంఘం నాయకులు సామాజికవేత్తలు పాల్గొన్నారు

## సాగర్ నీళ్లు లేక ఎండిపోతున్న మొక్క జొన్న పంటలు

### జిల్లా మంత్రి, చైర్మన్ నిర్లక్ష్యంతో పాలేరు జలాశయం అడుగంటింది

బోనకల్, ఫిబ్రవరి 28 ప్రజా పాలన ప్రతినిధి: సాగర నీళ్ల సమస్యతో వందల ఎకరాల్లో సాగుచేసిన మొక్కజొన్న పంట ఎండిపోతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు అన్నారు. సమస్యను ఎన్నిసార్లు అధికారుల ముందు విన్నవించిన నీటి సమస్య ఏమాత్రం తీర్చడం లేదని, వారిని అడిగితే అంటి ముట్టని సమాధానాలు చెప్తున్నారని మండల కేంద్రంలోని మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేయడం జరిగింది. మండల పరిధిలోని బోనకల్ బ్రాంచ్ కెనాల్ ఆయకట్టు కింద సుమారుగా 35 వేల ఎకరాల్లో రైతులు మొక్కజొన్న సాగు సాగు చేయడం జరిగింది. సాగు చేసిన నాటినుండి ప్రస్తుతం వరకు మండల రైతన్నలు నీటి కోసం రోడ్డు ఎక్కని రోజు లేదనీ, అడగని అధికారి లేదనీ అయినా అధికారుల్లో ఏమాత్రం చలనం లేదనీ, బిబిసి కి 1365



క్యూసెక్కుల నీరు రావాల్సి ఉండగా ప్రతిసారి కేవలం 800 క్యూసెక్కుల అరకొర నీటిని విడుదల చేస్తూన్నారని అన్నారు. జిల్లాలో బాధ్యతమైన పదవిలో ఉన్న మంత్రి,చైర్మన్లు రైతు సమస్యలను గాలికి వదిలేసి వారి ప్రచార ఆర్బాటాలకు సమయం కేటాయిస్తున్నారే తప్ప ఏనాడు రైతు సమస్యలనూ,నీటి సమస్యను పట్టించుకున్న దాఖలాలు లేవని వారు మండిపడ్డారు. పాలేరు జలాశయం అడుగంటుతుంటే కనీసం సోయ లేకుండా ఉండటం ఏమిటని వాళ్లు ప్రశ్నించారు. వారబంది ముగిసి 26వ తేదీన విడుదల కావలసిన నీళ్లు మూడు రోజులుగా జాప్యం చేయడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు వారబంది మీద రెండు మూడు రోజులు అదనంగా రైతులకు పంపిణీ చేసి వారిని ఆదుకోవాలని లేకపోతే రైతు నష్టపోయి అప్పులకోరికి పోయే ప్రమాదం ఉందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు నల్లవోతు సత్యనారాయణ,కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరావు,సర్పంచులు ఎర్రంశెట్టి సుబ్బారావు, ములకారపు రవి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్యా భద్రు నాయక్ వివిధ గ్రామాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## వినాయక మండపం పునర్నిర్మాణం

### - జడ్పీటిసి సొంత నిధులతో నిర్మాణ పనులు

చేవెళ్ల ఫిబ్రవరి 28( ప్రజా పాలన):- చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో వినాయక మండపం పునర్నిర్మాణ నికి చేవెళ్ల జడ్పీటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి తన సొంత నిధులతో పునర్నిర్మాణానికి పూర్తి బాధ్యత వహిస్తూ నిర్మాణ పనులు మంగళవారం అంబేద్కర్ నగర్ కాలనీవాసులతో కలిసి ప్రారంభించారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు తాను ఎల్లవేళలా ప్రజలకు సహకరిస్తూ ఉంటానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ప్రజల పక్షాన ఉంటూ సేవ చేసేందుకు తాను అన్ని విధాలుగా సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఇందుకు ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమె కోరారు.

ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ నత్తి కృష్ణారెడ్డి, నాయకులు దండు సత్తి, మర్పల్లి సాయి, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మద్దెల జంగయ్య, తలారి యాదయ్య, బురాన్ సత్యానందం మద్దెల శ్రీనివాస్, యాదయ్య, కరుణాకర్, నరేష్, సంగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

మీర్ పేట్ : స్థానిక తీగల కృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ రోజు జాతీయ సైన్స్ దినోత్సవం జరిగింది. సైన్స్ అండ్ సొసైటీ స్టూడెంట్స్ క్లబ్ నిర్వహించిన సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. వెంకట మురళి మోహన్ అధ్యక్షతన పలు కార్యక్రమాలు చేపట్టారు. ఐఐసిటి మాజీ చీఫ్ టెక్నీకల్ ఆఫిసర్ డాక్టర్ కలపల బాబురావు గారు ముఖ్యఅతిథి మాట్లాడుతూ వైజ్ఞానిక రంగంలో తొలి నొబెల్ అందుకున్న కాంతి పుంజం. ప్రతిష్టాత్మక దేశ పౌర పురస్కారం భారతరత్న అందుకున్న తొలి విజ్ఞాన కెరటం. ఒక్క మాటలో చెప్పాలంటే వైజ్ఞానిక శాస్త్రానికే వైద్యుడిలా మారిన వైజ్ఞానిక యోధుడు. ఆధునిక భారత విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప చేసిన వ్యక్తుల్లో సర్ సీవి రామన్ అగ్రగణ్యుడు అని అన్నారు. వైజ్ఞానిక ఆవిష్కరణల్లో భారతీయులకు నోబెల్ రావడం గగనం, అలాంటిది సర్ సీవీ రామన్ ఆ ఘనత సాధించి చరిత్ర పుటల్లో నిలిచారని, అంతేకాక, విజ్ఞాన శాస్త్రంలో నోబెల్ అందుకున్న ఏకైక ఆసియా వాసిగా చరిత్ర సృష్టించా రని కొనియాడారు. సీవీ రామన్‌గా పేరుగాంచిన ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త చంద్రశేఖర్ వెంకట రామన్. ఆయన 1928 ఫిబ్రవరి



28న రామన్ ఎఫెక్ట్‌ను కనుగొనడంతో ఆ రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటాం. భౌతికశాస్త్రంలో రామన్ చేసిన అపారమైన సేవలకు గుర్తింపుగా ఆయన గౌరవార్ధం ఆ రోజుని జాతీయసైన్స్ దినంగా ప్రభుత్వం ప్రకటించింది. రామన్ ఎఫెక్ట్ అనే అంశం పై నేచర్ పత్రికలో సి.వి. రామన్ ప్రచురించిన వ్యాసాలను చూసి ప్రపంచం ఆశ్చర్యపడింది. 1930 డిసెంబర్‌లో సి.వి.రామన్ కు నోబెల్ బహుమతి ప్రకటింపబడింది. వీరికి 1954లో భారతరత్న బహుకరింపబడింది. భౌతిక శాస్త్రంలో భారత కీర్తి కిరీటి సి.వి రామన్. ప్రపంచ వైజ్ఞానిక రంగంలో భారతదేశపు కీర్తి బావుటాను ఎగురవేసి, భారతదేశపు వైజ్ఞానిక రంగంలో ఏకైక నోబెల్ బహుమతి విజేతగా, అన్నింటికీ మించి భారతరత్నగా మనందరికి సుపరిచితుడు శ్రీ చంద్రశేఖర్ వెంకటరామన్. ఏటా ఒక్కో థీమ్‌తో జాతీయ సైన్స దినోత్సవం జరుపుతు ంటారు. ఈ ఏడాది ' గ్లోబల్ సైన్స్ ఫార్ గ్లోబల్ వెల్ బీయింగ్' అనే థీమ్‌ను తీసుకున్నారు. విశ్వము పై సైన్స్ ప్రయోజనకరమైన ప్రభావాన్ని చూపాలని, అభ్యాసకులు సైన్స్, ఆవిష్కరణలపై ఎక్కువ ఆసక్తిని కలిగి ఉండాలని ఈ థీమ్‌ను ఎంచుకున్నారు. ప్రస్తుత శాస్త్రీయ సమస్యలు, వృత్తి, అభ్యసనం, సామర్థ్యంలో చిక్కుముడులను విప్పడానికి జ్ఞానాన్ని మరింత ప్రోత్సహించడం కోసం ఈ అంశం ఎంపిక చేశారు. కొత్త రాతియుగం సమాజంలో అభివృద్ధి చెందిన సామాజిక స్థిరీకరణకు శాస్త్రీయ ఆధారాలు తక్కువగా ఉన్నాయి. సాంఘిక స్థిరీకరణ తరువాతి కాంస్య యుగం తో ముడిపడి ఉంది. హాహాపాఠశాల స్థాయిలోనే యువ మేధస్సులను ఉత్తేజపరిచి వారిలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి తద్వారా ప్రతి పాఠశాల నూతన ఆవిష్కరణల వేదికగా రూపొందించాల్సిన ఆవశ్యకత నేటి సాంకేతిక యుగంలో ఎంతైనా ఉంది. ప్రస్తుతం పాఠశాలలో ఉన్న ప్రయోగశాలలు సంప్రదాయ పాఠ్యాంశాలకు అనుగుణంగా రూపొందించినవే కాని ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా మాత్రం లేవు, చాలా పాఠశాలల్లో ప్రయోగశాలలే లేవు . ఇంటర్మీడియేట్ కళాశాలల్లో సైతం ప్రయోగ శాలలు లేకుండానే ప్రయోగ పరీక్షల్లో మార్కులు వేసి విద్యార్థుల్ని ఏమరుస్తున్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలి. పిల్లల చదువు కోసం తల్లిదండ్రులు ఎంతైనా కష్టపడాలి, పిల్లలకు లేని పోని భ్రమలు కల్పించకూడదు. పిల్లలు స్వంత వ్యక్తిత్వ వికాసం కోసం కృషిహా చేయాలి, అన్నింటికీ ఇతరులపై భారం వేస్తే పిల్లలు బలహీనం అయిపోతారు . పిల్లల్లో మేధావితనం పెరగాలి , విద్యార్థులకు శాస్త్రీయ దక్పథం అలవరుచు కోవాలి. కుల, మత భావనలు వ్యతిరేకించి, చదువ్న కేవలం జీవితంలో విజయం సాధించడానికి కాదు. జీవితంలో పరిపూర్ణత సాధించడానికి ఏ స్థాయిలోనైనా పాఠ్యాంశాలు విద్యార్థి కేంద్రంగా సాగి అతనికి సంపూర్ణ సంతృప్తిని కలిగించాలి. విద్యార్థుల మానసిక, భౌతిక, ఆరోగ్యం సామాజిక అభివృద్ధి దృష్టిలో పెట్టుకుని వారి భావోద్వేగాలు, సకారాత్మక నడవడికకు అవసరమైన పాఠ్యాంశాలను రూపొందించాల్సిన అవసరం ఉంది. విద్యార్థుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని వారిపై ఎటువంటి ఒత్తిడిలేని, సున్నితమైన సంరక్షణతో కూడిన విద్యను రూపొందించాలి. ప్రశ్నించే తత్వం, ప్రతి అంశాన్ని హేతుబద్ధం గా విశ్లేషించడం ,సృజనాత్మక, ఊహాత్మక భావ స్వేచ్ఛ వంటి వాటికి పెద్దపీట వేయాలి. విద్యార్థులు తమ లక్ష్యం చేరుకోవడానికి, సరైన మార్గంలో ప్రయాణించడానికి మేధోపరమైన సంభావితంగా అభివృద్ధికి విద్యాసంస్థలు చోదక శక్తిగా ఉపయోగపడాలని తెలిపారు. కార్యక్రమంలో డీన్లుహా డా యం. సురేష్ బాబు, డా బి. శ్రీనివాసరావు, డాహా ఫణి కుమార్,హా డా వి సిద్ధారెడ్డి, డాహా జె ప్రవీణ్, డా నాగరాజుహా అలాగేహా హావివిధ విభాగ అధిపతులు, అధ్యాపక మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ముచ్చుకోట సురేష్‌బాబు

## గూడెం ఎత్తిపోతల ద్వారా సాగునీరు ఇవ్వాలి పంటలు ఎండిపోతున్నాయని రైతుల ఆందోళన.

దండేపల్లి, ఫిబ్రవరి 28, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం లోని గుడెం ఎత్తిపోతల పథకం ద్వారా కడెం ప్రాజెక్టు ఆయకట్టు పంట పొలాలకు సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు ఆమరణ



నిరాహారదీక్ష చేపట్టారు. మంగళవారం

మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు సురేఖ సూచనల మేరకు ఆమరణ దీక్ష చేపట్టారు. ఐతే ఆమరణ దీక్ష చేస్తున్నట్లు ముందస్తు గా ప్రకటిస్తే పోలీస్ లు అరెస్టు చేస్తారనే ఉద్దేశ్యంతో దీక్ష ఆరంభించిన అనంతరం ఆమరణ దీక్ష చేస్తున్నట్లు ప్రకటించారు.

ఈ సందర్భంగా గూడెం ఎత్తిపోతల పథకం ద్వారా సాగు నీరు సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. తరచు పైపు లైన్లు పగిలిపోయి పంటలకు నీరు అందడం లేదని అన్నారు. దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాలకు సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని కాంగ్రెస్ నాయకుడు గడ్డం త్రిమూర్తి అన్నారు. విధిలోని స్థితిలో ఆమరణ నిరాహారదీక్ష చేపట్టినట్లు ఆయన తెలిపారు. అధికారులు, పాలకుల అలసత్వం వల్లనే రైతులు నష్టపోతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దండేపల్లి జడ్.పిటీసీ గడ్డం నాగరాణి,ఎంపిటిసిలు,లక్షెట్టిపేట, హాజిపూర్, మంచిర్యాల,నస్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో సైన్స్ దినోత్సవం..

తల్లాడ, ఫిబ్రవరి 28 (ప్రజా పాలన న్యూస్): అన్నారుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవం



సందర్భంగా క్విజ్, వ్యాసరచన, సైన్స్ ప్రయోగాలు నిర్వహించారు.

సి వి రామన్ జీవిత చరిత్ర గురించి ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విద్యార్థులు కి బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. రమేష్, సైన్స్ ఉపాధ్యాయలు మాధినెని నరసింహ రావు, మురళీకృష్ణ, భాష్యా, పొట్ట రామారావు , పులి వెంకటేశ్వర్లు, సునీత పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ ప్రజల వద్దకు ఆర్టీసీ

ప్రజా పాలన షాబాద్: దూరాలను దగ్గర చేసస్తా మీ అవసరాలకు ఆసరాగా 90 సంవత్సరాలుగా సురక్షిత సేవలందిసస్తా మీ మనసు గెలుచుకున్న తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ ప్రజా జీవితంలో ప్రధాన భాగమైన ప్రజా రవాణా సంస్థ ఈ సంస్థ అంతరించిపోకుండా ఆరాధించండి ఆశీర్వదించండి ప్రోత్సహించండి అంటూ టి ఎస్ ఆర్ టి సి షాద్నగర్ డిపో మేనేజర్ ఉష ఆధ్వర్యంలో ప్రజల వద్దకు ఆర్టీసీ ప్రోగ్రాంని షాబాద్ మండల్ మన్మరి గ్రామంలో నిర్వహించడం జరిగిందిలి లిఈ ప్రోగ్రాంలో భాగంగా డిపో మేనేజర్ ఉషా మాట్లాడుతూ రవాణా సౌకర్యం ఉంటేనే అభివృద్ధి అనేది సాధ్యమవుతుందని అందులో ప్రభుత్వ రవాణా అనేది ప్రజలకు అనుగుణంగా ప్రజలకు సేవ చేయడమే ముఖ్య ధ్యేయంగా టీ ఎస్ ఆర్ టి సి పనిచేస్తుంది ఆర్టీసీ వల్ల వికలాంగులకు గాని స్త్రీలకు వృద్ధులకు విద్యార్థినీ విద్యార్థులకు స్పెషల్ కన్సిషన్ ఇవ్వడం జరుగుతుంది అదేవిధంగా ఆర్టీ బస్సుల వల్ల ఏదైనా ప్రమాదం







జరిగినట్లయితే ప్రమాదం జరిగిన వ్యక్తులకు నష్టపరిహారం చెల్లిస్తుంది ఆర్టీసీ ప్రయాణం సురక్షిత ప్రయాణం ప్రైవేట్ వాహనాల ప్రయాణం ప్రమాదకరమైన ప్రయాణం అందుకని ఆర్టీసీని నష్టాల ఊబిలో కూరుకు పోకుండా ప్రతి ఒక్కరూ ఆర్టీసీ బస్సులను ఉపయోగించుకోవాలి కోవిడ్ టైంలో సొంత వాహనాలు ఎక్కువ కొనుకోవటం జరిగింది ఈ సొంత వాహనాలు ఉపయోగించుకోవడం వలన అదేవిధంగా ప్రైవేట్ వాహనాలు ఉపయోగించుకోవడం వలన టిఎస్ఆర్టిసి ఎంతగానో నష్టపోతుంది కాబట్టి టీ ఎస్ ఆర్ టి సి ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు అదేవిధంగా మన్మరి గ్రామానికి ఏ ఏ సమయాల్లో బస్సు అవసరం ఉందో ఏ సమయాల్లో బస్సులు నడిపితే ప్రయాణికులు ఎక్కువగా వస్తారో గ్రామ పెద్దలను అడిగి తెలుసుకున్నారులి లిసర్పంచ్ సుహాసిని సత్యనారాయణ డిప్యూటీ సర్పంచ్ గోపాల్ అడ్వకేట్ నర్సింలు బేగారి అంజయ్య మాట్లాడుతూ మన్మరి గ్రామానికి బస్సు సౌకర్యం సరైన సమయానికి లేకపోవడం గ్రామ ప్రజలకు ఎంతో ఇబ్బందికరమైన విషయం సరైన టైంలో బస్సు రాకపోవడం వలన మహిళలు విద్యార్థిని విద్యార్థులు ఎన్నో అవస్థలు పడుతున్నారు వచ్చే బస్సు అన్ని గ్రామాల తిరుగుకుంటూ పోతే షాద్నగర్ పోయేవరకు గంట టైం పడుతుంది ఈ సమయపాలన ప్రయాణకులకు విసుగు తెప్పించే విధంగా ఉంది కాబట్టి బస్సు ప్రయాణం చేయలేకపోతున్నారు అని అన్నారులి లిఈ కార్యక్రమంలో సర్పంచ్ వాసిని సత్యనారాయణ డిప్యూటీ సర్పంచి గోపాల్ అడ్వకేట్ నర్సింలు బేగారి అంజయ్య బేగరి బందయ్యా డిపో మేనేజర్ ఉష అసిస్టెంట్ ఆనంద్ రావ్ సి ఆర్ సి వెంకటేష్ ఎస్ డీ ఐ అర్జున్ న్యూ అసిస్టెంట్ సుధాకర్ రంగాపురం వెంకటేష్ రంగపురం మహేష్ సతీష్ కావాలి మహేష్ కారోబార్ పరమేష్ కందివనం శంకరయ్య రామకృష్ణ ముశిలయ్య యాదయ్య శేఖర్ మల్లేష్ జటని అంజయ్య రామ్ రెడ్డి వెంకటేష్ బీరయ్య చంద్రయ్య శీను రామకృష్ణ బాలరాజ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారులి

# వైద్య విధాన పరిషత్ స్టాండింగ్ కౌన్సిల్ గా విజయ్ ప్రశాంత్ నియామకం

## రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బి.ఆర్ కృష్ణ ముదిరాజ్

వికారాబాద్ బ్యూరో 28 ఫిబ్రవరి ప్రజాపాలన : తెలంగాణ వైద్య విధాన పరిషత్ స్టాండింగ్ కౌన్సిల్ గా విజయ ప్రశాంతును సీఎం కేసీఆర్ నియమించినందుకు శుభాభివందనాలని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బిజెపి నాయకులు బిఆర్ కృష్ణ ముదిరాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ హైకోర్టులో వైద్య విధాన పరిషత్ స్టాండింగ్ కౌన్సిల్ గా రంగారెడ్డి జిల్లా కోర్టు మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయ్ ప్రశాంత్ ను ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపామని స్పష్టం చేశారు. రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బి.ఆర్ కృష్ణ ముదిరాజ్ ఉస్మానియా యూనివర్సిటీ న్యాయ విద్యార్థులు బిఆర్ సాయి తేజ ముదిరాజ్ అతని స్నేహితులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.





బిఆర్ కృష్ణ ముదిరాజ్ విజయ్ ప్రశాంత్ కు షాలువా కప్పి ఘనంగా సన్మానించారు. విజయ్ ప్రశాంతును హైకోర్టులో వైద్య విధాన పరిషత్ స్టాండింగ్ కౌన్సిల్ గా నియమించడం తో బీసీలకు దక్కిన గొప్ప గౌరవం అని కొనియాడారు. సీఎం కేసీఆర్ కు ప్రత్యేక అభివందనాలు తెలిపారు.

తెలంగాణ ఉద్యమంలో విజయ ప్రశాంత్ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. న్యాయవాదుల జేఏసీలో ప్రధాన భూమిక వహించారని వివరించారు. విజయ ప్రశాంత్ తెలంగాణ వచ్చేంతవరకు ఆహర్నిశలు కష్టపడ్డాడని పేర్కొన్నారు. ఉద్యమకారుడు మహా మేధావి అయిన విజయ ప్రశాంత్ ను ఆలస్యంగానైనా గుర్తించి తగిన గుర్తింపు ఇచ్చిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు ధన్యవాదాలు తెలిపారు.

# బిఆర్ఎస్ సర్కార్ ఆటలు చెల్లవు:

## బిజెపి రాష్ట్ర కార్యదర్శి కె.ప్రకాష్ రెడ్డి

ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి తేదీ 28ప్రజాపాలన ప్రతినిధిప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బిఆర్ఎస్ సర్కార్ కు ఇదే చివరి రోజులని మళ్లీ అధికారులోకి వచ్చే పరిస్థితి లేదని బిజెపి రాష్ట్ర కార్యదర్శి కె. ప్రకాశ్ రెడ్డి అన్నారు ప్రజాగోస బిజెపి భరోసా లో భాగంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజాల్ మున్సిపాలిటీలో బూతుల సంఖ్య 229, 230, 231 శక్తి కేంద్రం ఇంచార్జ్ రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు బచ్చిగల రమేష్ అధ్యక్షతన జరిగిన కార్నర్ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని



పూర్తిగా అప్పుల్లోకి నెట్టేసిన బిఆర్ఎస్ సర్కార్ కు రాబోయే ఎన్నికల్లో జనం బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. ప్రభుత్వం మోసపూరితమైన మాయమాటంతో ప్రజలను తప్పుడు వాగ్దానంతో మోసం చేసి అధికారులకు వచ్చి 9 సంవత్సరాలు కావస్తున్న ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఎందరో బలిదానాల, త్యాగాల ఫలితంగా తెలంగాణ సాధించుకుంటే కేసీఆర్ కుటుంబం మాత్రమే లబ్ధి పొందడం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు తప్పకుండా రాష్ట్రం లో బిజెపికి పట్టం కట్టాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు తూళ్ళ నరసింహ గౌడ్ తుర్కయంజాల్ రైతు సేవ సకరం సంఘం వైస్ చైర్మన్ కొత్త రామ్ రెడ్డి రాష్ట్ర నాయకులు కొండ్రు పురుషోత్తం సానం అంజయ్య పలుస శ్రవణ్ కుమార్ గౌడ్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శ్రీలత అనిల్ కుమార్, వైలారం బాబు, ప్రధాన కార్యదర్శులు మాధు, శ్రీకాంత్ రెడ్డి,యంజాల శ్రీనివాస్ రెడ్డి, మహిళా నాయకురాళ్లు తూళ్ళ వసంత, మారగౌని సునీత, బీజేవైఎం జిల్లా నాయకులు మల్లెల ప్రేమ్ సాయి, బూతు అధ్యక్షులు నాయిని చంద్రమోహన్, దేశగౌని సురేందర్, ఖానపురం లక్ష్మణ్, కాంచనాని దాన్, బాలకృష్ణ,అజయ్ గౌడ్, ముదిగొండ నర్సింహ ముఖ్య కార్యకర్తలు


FORM IV

(See rule 8)

Statement about ownership and other particulars about News Paper

**PRAJAPALANA** RNI Reg No : TELTEL/2017/73383

| | | |
|---|---|---|
| 1. Place of publication | : | HYDERABAD |
| 2. Periodicity of its publication | : | DAILY |
| 3. Printer's Name | : | SAJJA DHANUNJAYA SARATH |
| Nationality | : | INDIAN |
| Address | : | UNYTED PUBLICATION 6-2/29/312, III FLOOR, DOULAT PLAZA, LAKADIKAPUL, KHAIRATHABAD MAIN ROAD, DIST-HYDERABAD, TELENGANA STATE. INDIA |
| 4. Publisher's Name | : | SAJJA DHANUNJAYA SARATH |
| Nationality | : | INDIAN |
| Address | : | UNYTED PUBLICATION 6-2/29/3/12, III FLOOR, DOULAT PLAZA, LAKADIKAPUL, KHAIRATHABAD, MAIN ROAD DIST-HYDERABAD, TELENGANA STATE, INDIA |
| 5. Editor's Name | : | SAJJA DHANUNJAYA SARATH |
| Nationality | : | INDIAN |
| Address | : | UNYTED PUBLICATION 6-2/29/3/12, III FLOOR, DOULAT PLAZA, LAKADIKAPUL, KHAIRATHABAD, MAIN ROAD DIST-HYDERABAD, TELENGANA STATE, INDIA |
| 6. Names and addresses of individuals who own the newspaper and partners or shareholders holding more than one percent of the total capital. | : | SAJJA DHANUNJAYA SARATH UNYTED PUBLICATION 6-2/29/3/12, III FLOOR, DOULAT PLAZA, DIST-HYDERABAD, TELENGANA STATE, INDIA |

I, SAJJA DHANUNJAYA SARATH hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Date : 28-02-2023

Place : HYDERABAD

Sd/-

SAJJA DHANUNJAYA SARATH

Printer & Publisher

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

**బుధవారం 01, మార్చి 2023**

## ఇంకా 'దిగ్భ్రాంతి' యేనా?

దేశవ్యతిరేక శక్తులకు సుప్రీంకోర్టు పనిముట్టుగా మారిందనీ, నిన్నటిదాకా ఉగ్రవాదులను కాపాడేందుకు దానిని వాడుకున్నారనీబీ దేశం సొమ్ముతో మనుగడ సాగిస్తున్న కోర్టు ఈ దేశపు చట్టాల ప్రకారం, ప్రజల కోసం పనిచేయాలనీ%--% ఆర్ఎస్ఎస్ పత్రిక 'పాంచజన్య' చాలా తీవ్రమైన వ్యాఖ్యలు చేసింది. సాధారణంగా ఈ తరహా వ్యాఖ్యలను మనం 'దిగ్భ్రాంతికరం' అని వర్ణిస్తూ ఉంటాం. విచిత్రమేమిటంటే, ఇలాంటి 'దిగ్భ్రాంతి'కి గత తొమ్మిదేళ్లుగానూ మనం లోనవుతూనే ఉన్నాం. గత వారం, పదిరోజుల విషయాలకే వస్తే, బీబీసీపై ఐటీ 'సర్వే' కానీ, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని గవర్నర్‌గా నియమించడం కానీబీ ఇంకొంచెం వెనక్కివెడితే, అదానీకి సంబంధించిన హిండెన్ బర్గ్ రిపోర్ట్‌పై తగిన స్పందన లోపించడం కానీ కొంచెం హెచ్చుతగ్గుల తేడాలో 'దిగ్భ్రాంతి' కలిగించేవే. ఇక్కడ అసలు ప్రశ్నేమిటంటే, ఇన్నేళ్ల అనుభవంలో ఇవి 'మామూలు' అయిపోవాలి కదా, ఇప్పటికీ ఎందుకు 'దిగ్భ్రాంతి' కలిగిస్తున్నాయనేది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఈ డెబ్భై ఆరేళ్లుగా పార్లమెంటరీ ప్రజాస్వామ్యమూ, దానికి అనుగుణమైన రాజ్యాంగమూ, దాని వెలుగులో ఆయా వ్యవస్థల ఏర్పాటు రూపంలో ఒక చట్రాన్ని నిర్మించుకుని ఆ పరిధిలో మనం పనిచేస్తున్నాంబీ ఎంత 'చట్రబద్ధం'గా పనిచేస్తున్నామనేది వేరే విషయం. ఈ తొమ్మిదేళ్లలోనూ ఆ చట్రం మాత్రం పైకి అలాగే ఉన్నట్టు కనిపిస్తోంది. కాకపోతే, ఉండి ఉండి ప్రభుత్వమూ, పార్టీ, వాటి ఇతర భావజాలసోదరులూ ఆ చట్రంలోంచి ఒకసారి అలా బయటికి గెంతి మళ్ళీ లోపలికి వెళ్లిపోవడం జరుగుతోంది. అదిగో, అలాంటి ప్రతి గెంతూ మనకు 'దిగ్భ్రాంతి' కలిగిస్తోందన్నమాట. చట్రం అలాగే ఉంది కదా అనే భ్రమలో ఉన్నాం కనుక, దాన్ని దాటినప్పుడల్లా 'దిగ్భ్రాంతి' చెందవలసివస్తోంది. ఆ చట్రం బయటికి అలాగే ఉన్నట్టు కనిపిస్తోంది కానీ, లోపలినుంచి శిథిలమవుతోందన్న సంగతి మనకు తెలియదు. నిష్పాక్షికంగా చెప్పాలంటే, రాజకీయ ప్రత్యర్థులనే కాదుబీ బుద్ధిజీవులను కూడా పల్టీ కొట్టించగల ఒక మహా వ్యూహం అటువైపునుంచి చాలా నిశ్శబ్దంగా, ఎంతో పకడ్బందీగా, దీర్ఘకాలిక ప్రాతిపదికమీద అమలుజరుగుతోంది. దీనిని పైపైన మాత్రమే అర్థం చేసుకుని ఫాసిజం, నియంతృత్వం వగైరా ఆధునికమైన మాటలతో అభివర్ణించి ఆవేశపడుతున్నాం. ఈ పరిస్థితిలో కాసేపు అటువైపునుంచి అర్థం చేసుకోడానికి ప్రయత్నిస్తే ఎలా ఉంటుందో చూద్దాం. స్వాతంత్ర్యం వచ్చాక మనం తెచ్చుకున్న రాజ్యాంగం నిన్నటి మన గమనానికి, నేటి గమనానికి మధ్య ఒక ముఖ్యమైన విభజనరేఖ అయింది. గతాన్ని ఉన్నచోటే ఉంచేసి, రాజ్యాంగ ఆదర్శాల వెలుగులో ఒక కొత్త జాతిగా అవతరించే దిశగా భవిష్యత్తులోకి అడుగుపెడుతున్నామని కనీసం సూత్రరీత్యానైనా అనుకునే పరిస్థితి నిన్నటి వరకూ ఉండేది. ఇప్పుడు మన గమనం సరిగ్గా దానికి వ్యతిరేకమార్గం పట్టింది. వెనక్కి వెళ్ళడం ప్రారంభిస్తే అది ఎంతవరకూ వెడుతుంది? వేల సంవత్సరాలకు విస్తరించిన భారతదేశపు గతంలోకి, ఎంతో వైభవోపేతమని చెప్పుకునే దాని మత, సంస్కృతీ, నాగరికతల్లోకి, వాటి గురించిన అందమైన కల్పనల్లోకి వెడుతుంది. దాంతోపాటు తప్పనిసరిగా కుల/వర్ణవ్యవస్థ, అది కల్పించే హెచ్చుతగ్గులు, పీడన, వైషమ్యాలు, వివాదాలు, వైరుధ్యాలు, అనైక్యత వగైరా అందవిహీనమైన వాస్తవికతలోకి కూడా వెళ్లవలసివస్తుంది. ఇది గతానికి సంబంధించిన ఒక మిశ్రమ బ్యాగేజీ అనుకుందాం. ఇప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వమూ, పార్టీ, దాని భావజాలసోదరులు మోస్తున్నది ఈ మిశ్రమ బ్యాగేజినే. పైన చెప్పిన దేశం గురించిన అందమైన కల్పననుంచి, అన్నివిధాలా సుందరమైన ఒకనాటి భారతదేశాన్ని పునఃప్రతిష్ఠించాలనే సంకల్పంనుంచి ఊపిరిపోసుకున్న భావజాలం అది. పైన చెప్పిన అందవిహీనమైనవాటిని కూడా తమదైన ఒక దృక్పథం నుంచి వ్యాఖ్యానించి సరిపెట్టడం కూడా ఇందులో ఉంటుంది. ఉదాహరణకు, వర్ణ/కులవ్యవస్థ ఉన్నప్పటికీ అందరిమధ్యా సహజీవనం, సోదరభావం, సామరస్యం వెల్లివిరిసిందే తప్ప వైషమ్యాలూ, విరోధాలూ మొదట్లో లేవుబీ అది విదేశీపాలకులు, ప్రభావాలు తెచ్చిపెట్టిన వికృతి! వేలు కాకపోతే, వందల సంవత్సరాల కాలికమైన దూరం నుంచి ఎంతో వైభవోపేతంగానూ, ఉజ్వలంగానూ, ఆదర్శవంతంగానూ ఊహించుకునే ఒకనాటి భారతీయ సమాజాన్ని పునఃప్రతిష్ఠించాలంటే మొదట ముస్లింల రూపంలో, ఆ తర్వాత బ్రిటిషర్ల రూపంలో, ఆ తర్వాత ఆధునిక భారతదేశంలో లౌకికవాదం, నాస్తికత్వం, వామపక్షవాదం, వామపక్ష తీవ్రవాదరూపంలో దేశాన్ని పట్టి పీడిస్తున్న సకలజాడ్యాలనూ తుడిచిపెట్టవలసిందే. దేశవిభజన తాలూకు గాయాలను తిరిగి రేపడం ద్వారా, దేశస్థాయిలో ఒక అంతర్గత శత్రువును విరాడ్రూపంలో పెంచి చూపించి మెజారిటీ మతస్థులను కూడగట్టుకోవడం పైన చెప్పిన ప్రక్రియకు తక్షణ రాజకీయ అభివ్యక్తి అయింది. గత తొమ్మిదేళ్లుగా ప్రజాస్వామిక ఎన్నికల ప్రక్రియ బాగానే కలసివస్తోంది కనుక, మొదటిసారి మోదీ రూపంలో ప్రభావశీలమైన నాయకత్వం తమ భావజాలం మూలమూలకూ వ్యాపించడానికి దోహదపడుతోంది కనుక ఈ ఆనుకూల్యతను చెరపుకోకుండా ప్రస్తుతానికి ఉండీ ఉడిగీ షాక్ ట్రీట్‌మెంట్ ఇస్తే చాలు. అలాగని ఇప్పటి అనుకూల వాతావరణం రేపు ఉంటుందన్న హామీ లేదు కనుక పై జాడ్యాలను తుడిచిపెట్టే పని ఇప్పటికిప్పుడు యుద్ధప్రాతిపదికపై జరుగుతూనూ ఉండాలి. సంఘ్‌పరివార్ శిబిరంలో అంతర్గతంగా ఎలాంటి చర్చలు జరుగుతూ ఉంటాయో మనకు తెలియదు కానీ, కచ్చితంగా ఇలాంటి మథనం సాగుతూ ఉంటుందని అనుకోవచ్చు. యుద్ధప్రాతిపదిక అనేసరికి రీతిరివాజులు, నీతి, అవినీతుల గురించిన భావనలు తప్పనిసరిగా తలకిందులవుతాయి, యుద్ధకాలంలో మనదేశంలోనే కాదు, ఇతర దేశాల్లో కూడా ఆయా పక్షాలు సాధారణ నీతినియమాల నుంచి పక్కకు జరగడం మామూలే. లక్ష్యమే కాదు, ఆ లక్ష్యాన్ని సాధించడానికి ఉపయోగించే సాధనమూ పరిశుద్ధంగానే ఉండాలన్నది మధ్యలో మనకు గాంధీ పరిచయం చేసిన ఆదర్శమే కానీ, ముందునుంచీ మనం అలవరచుకున్న ఆదర్శమేమీ కాదు. యుద్ధమనేసరికి సాధారణ నీతినియమాల నుంచి పక్కకు తప్పుకోవడం రామాయణ, మహాభారతాల్లోనే కాదుబీ చరిత్రకాలంలోనూ కనిపిస్తుంది. రాముడు వాలిని చెట్టు చాటునుంచి చంపడం సాధారణనీతిలో తప్పే అయినా, యుద్ధనీతిగా సరిపెట్టుకునే చర్యే. అలాగే మహాభారతంలో అశ్వత్థామ చనిపోయాడన్న అబద్ధంతో ద్రోణునితో అస్త్రసన్యాసం చేయించి చంపడం కానీ, కుంగిపోతున్న రథాన్ని లేవనెత్తుకుంటున్న సమయంలో కర్ణుని చంపడం కానీ యుద్ధనీతిలో భాగంగా సర్ది చెప్పుకున్నవే. యుద్ధంలో సాధారణనీతిని తప్పడం కౌరవపక్షంలోనూ కనిపిస్తుంది. ద్రోణుడు తను పన్నిన వ్యూహాన్ని ఛేదించి ముందుకుసాగడానికి శిష్యవాత్సల్యంతో అర్జునుడికి దారినివ్వడం అలాంటిదే. సాంప్రదాయికంగా చూస్తే, అవినీతి, దోపిడీ, దౌర్జన్యం పునాదులపై రాజ్యం అవతరించడం కూడా మనకు అభ్యంతరకరం కాదు. విశ్వనాథ సత్యనారాయణ తన 'వేయిపడగలు' నవలలో కథానాయకుని కార్యక్షేత్రమైన సుబ్బన్నపేట జమీందారీ అలాంటి పునాదులపై అవతరించిన సంగతిని ఏ మాత్రం దాపరికం లేకుండా చెప్పడం దీనికి ఉదాహరణ.

# రాజ్యాంగ సంస్థలపై నమ్మకం పోతోంది!






ఏక్‌నాథ్ షిండే వర్గాన్ని అసలైన శివసేన పార్టీగా గుర్తిస్తూ, దానికే ఎన్నికల చిహ్నమైన 'విల్లు, బాణం' కేటాయిస్తూ భారత ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయం పట్ల మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన నాయకుడు, ఉద్ధవ్ బాలాసాహెబ్ థాకరే తీవ్ర ఆగ్రహం వెలిబుచ్చడంలో ఆశ్చర్యం లేదు. ఉద్ధవ్ థాకరే మరొక అడుగేసి, ఎన్నికలకు సంబంధించిన ఈ రాజ్యంగ సంస్థను తక్షణమే రద్దు చేయాలని, సరైన ప్రక్రియ ద్వారా ప్రక్షాళన చేసి పునర్వ్యవస్థీకరణ జరగాలని డిమాండ్ కూడా చేశారు. 2024లో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలే భారతదేశంలో చివరి ఎన్నికలయ్యే ప్రమాదమున్నదని, ఆ తరువాత వచ్చేది నియంతృత్వ పాలన కావచ్చునని భవిష్యవాణి కూడా చెప్పారు. నేషనలిస్ట్ కాంగ్రెస్ నాయకుడు, అపార అనుభవం వున్న సీనియర్ రాజకీయవేత్త శరద్ పవార్, ఎన్నికల సంఘం నిర్ణయంపై వ్యాఖ్యానిస్తూ, కొన్ని రాజ్యాంగ సంస్థలు అందరి విషయంలో సమన్యాయంతో వ్యవహరించాల్సిన బాధ్యత వుందని, తన రాజకీయ జీవితంలో ఒక రాజకీయ పార్టీకున్న మొత్తం నియంత్రణను సమూలంగా తీసేసి ఇతరులకు అప్పచెప్పడం ఎన్నడూ జరగలేదని అన్నారు. గతంలో అత్యంత ప్రాముఖ్యత సంతరించుకున్న ఈ భారత రాజ్యాంగ సంస్థ పూర్వపు సంప్రదాయాన్ని, నిష్పాక్షికమైన ప్రతిష్టనూ నిలుపుకోగలదా అన్న ఆందోళన క్రమేపీ కలుగుతున్నది. ప్రజాస్వామ్యం పదికాలాలపాటు పటిష్టంగా నిలదొక్కుకోవాలంటే రాజ్యాంగం ప్రసాదించిన సుమారు 20రాజ్యాంగ సంస్థలు నిష్పాక్షికంగా పనిచేయాలి. కాని ఇప్పుడు అంతా ఆ స్ఫూర్తికి విరుద్ధంగా జరుగుతున్నది. స్వాతంత్ర్యానంతరం కొంతకాలం మినహాయించి, కేంద్రంలో అధికారంలో ఉన్న వరుస ప్రభుత్వాల రాజకీయ జోక్యంతో, ఈ సంస్థల తటస్థ స్వభావం వివాదాస్పదంగా మారుతూ వస్తున్నది. ఉదాహరణకు అటార్నీ జనరల్ అనే రాజ్యాంగ సంస్థనే తీసుకుందాం. కేంద్ర ప్రభుత్వ ప్రధాన న్యాయ సలహాదారైన అటార్నీ జనరల్ సర్వసాధారణంగా ప్రముఖ న్యాయ నిపుణుడై వుంటాడు. కేంద్ర మంత్రిమండలి సలహా మేరకు ఆర్టికల్76(1) ప్రకారం రాష్ట్రపతి ఈ నియామకం చేయడం అంటే ఒకవిధంగా తటస్థ వ్యక్తి కాదనే కదా! అయినప్పటికీ ఇది ఒక రాజ్యాంగ అధికారవే. కార్యనిర్వాహక అధికారం లేని అటార్నీ జనరల్‌కు సహాయపడేందుకు సొలిసిటర్ జనరల్, అదనపు సొలిసిటర్ జనరల్ వుంటారు. అటార్నీ జనరల్ వెల్లడించిన అభిప్రాయాలు పలుసందర్భాలలో రాజకీయంగా ఉండేవని విశ్లేషకులు అభిప్రాయపడేవారు. ఒక సందర్భం పేర్కొనాలంటే, ఇందిరాగాంధీ ప్రజల కనీస హక్కులను కాలరాస్తూ 1975 జూన్ 25న ఆమె దేశంలో ఎమర్జెన్సీ విధించారు. అప్పుడు ఒకసారి, 'అత్యవసర పరిస్థితిలో ప్రాథమిక హక్కులు రద్దు అవుతాయని వాదిస్తున్నారు కదా, జీవించే హక్కు కూడా రద్దు అవుతుందా?' అని దేశ సర్వోన్నత న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ హన్స్‌రాజ్ ఖన్నా ప్రశ్నించినప్పుడు అలనాటి అటార్నీ జనరల్ నిరేన్‌డే ఔనని సమాధానమిచ్చారు! మరో ప్రధానమైన రాజ్యాంగ సంస్థ 'కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్' (కాగ్). భారతదేశ అత్యున్నత ఆడిట్ సంస్థ 'కాగ్' రాజ్యాంగంలోని ఆర్టికల్ 148కి అనుగుణంగా ఏర్పాటైంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన శాఖల, స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థల, ప్రభుత్వ కార్పొరేషన్ల, ప్రభుత్వం ద్వారా గణనీయంగా నిధులు పొందుతున్న సంస్థల వివిధ రకాల ఆదాయ, వ్యయాలను ఆడిట్ చేసే అధికారం కాగ్‌కు వుంది. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్‌ను రాష్ట్రపతి నియమిస్తారు. అలా జరిగే నియామకంలో ప్రభుత్వానికి నచ్చిన వ్యక్తినే నియమించడానికి అవకాశాలు ఉన్నాయనడానికి ఉదాహరణగా ప్రస్తుతం ఆ పదవిలో వున్న గిరీష్ చంద్ర ముర్ము నియామకాన్ని పేర్కొనవచ్చేమో. కాకపోతే ఆయన ఆ పదవికి అత్యంత అర్హుడు కావచ్చునేది వేరే విషయం. ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ముర్ము ఆయనకు ముఖ్య కార్యదర్శిగా పనిచేశారు కదా! ఇలాంటప్పుడు పారదర్శకతకు ప్రామాణికం ఏంటి? మరొక వివాదాస్పద రాజ్యాంగ సంస్థ ఆర్థిక సంఘం లేదా ఫైనాన్స్ కమిషన్. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్యన ఉండాల్సిన ఆర్థిక సంబంధ బాంధవ్యాలను నిర్వచించడానికి రాజ్యాంగం 280 ప్రకరణ కింద, ఐదేళ్లకు ఒకసారి క్రమానుగతంగా రాష్ట్రపతి ద్వారా ఏర్పాటు చేయబడే రాజ్యాంగ సంస్థే ఫైనాన్స్ కమిషన్. ఇంతవరకు 15 ఫైనాన్స్ కమిషన్ల ఏర్పాటు జరిగింది. పలు సందర్భాలలో అధికారంలో ఉన్న పార్టీకి చెందిన రాజకీయ నాయకుడిని కమిషన్ చైర్మన్‌గా నియమమించడం ఆనవాయితీ. కమిషన్ ఉద్భవించి 70 ఏళ్లు దాటినప్పటికీ, కేంద్ర-రాష్ట్ర స్థాయిలో వివిధ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పటికీ, ఆర్థిక సంఘం ఆలోచనాధోరణిలోను, విధానంలోను గుణాత్మక మార్పు ఆశించినంత స్థాయిలో కనిపించలేదు. భారత దేశ విస్తృత ఆర్థిక విధానం మొత్తం కేంద్ర ప్రభుత్వంతో ఉంటుంది. ఏ నిధులనైతే, పన్నులనైతే కేంద్రం విధిగా రాష్ట్రాలకు పంపిణీ చేయాలో, చేయాల్సిన ఆగత్యం ఉందో, ఆ పని చేయకుండా వాటిని కేంద్రీకరించి తమ గుప్పిట్లో పెట్టుకున్నది. ఈ నేపథ్యంలోనే, భారత్ రాష్ట్ర సమితి అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తాను ప్రతిపాదించిన జాతీయ అభివృద్ధి అజెండాలో భాగంగా, రాజ్యాంగ సంస్కరణలు అనే అంశం కింద, కేంద్ర ఆర్థిక వనరులను, రాష్ట్రాల ఆర్థిక వనరులను, పరిస్థితులను విశ్లేషించడానికి, అంచనా వేయడానికి. శాశ్వత ప్రాతిపదికమీద ఆర్థిక సంఘం ఏర్పాటు జరగాలని సూచించారు. భారత ప్రభుత్వ గ్రూప్ 'ఏ' అధికారుల, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల సీనియర్ అదికారుల, స్వతంత్ర ప్రతిపత్తి కల కేంద్ర సంస్థల అధికారుల నియామకాలకు సంబంధించిన ప్రీమియర్ కేంద్ర నియామక రాజ్యాంగ సంస్థ, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపీఎస్సీ). అఖిలభారత సర్వీసు అధికారుల నియామకం కూడా యుపీఎస్సీ నిర్ధారించిన విధానం ద్వారా మాత్రమే జరగాలని రాజ్యాంగం ఆదేశిస్తున్నది. ఒక్క నియామకమే కాకుండా బదిలీ, పదోన్నతి, క్రమశిక్షణా వ్యవహారంలో కూడా ప్రభుత్వం యుపీఎస్సీని సంప్రదించాల్సిన అవసరం ఉన్నది. ఆర్టికల్ 316 కింద యుపీఎస్సీ చైర్మన్, సభ్యుల నియామకాన్ని రాష్ట్రపతి చేస్తారు. అందుకే అది నేరుగా రాష్ట్రపతికే రిపోర్ట్ చేయాలి. ఇవన్నీ ఏ మేరకు రాజ్యాంగ స్ఫూర్తితో జరుగుతున్నాయో విశ్లేషించాలి. అవసరమైన మార్పులు, చేర్పులు చేయాలి. రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు కూడా సర్వీస్ కమిషన్లు వుండాలని రాజ్యాంగం నిర్దేశిస్తున్నది. మరో రాజ్యాంగ సంస్థ ఆర్టికల్ 263 కింద ఏర్పాటయ్యే అంతర్ రాష్ట్ర మండలి. దీని అవసరం కలిగినప్పుడు దాని ఏర్పాటు చేయడానికి రాష్ట్రపతికి అధికారం వున్నది. తదనుగుణంగా, 1990 సంవత్సరంలో సర్కారియా కమిషన్ సిఫార్సుల దరిమిలా, శాశ్వత ప్రాతిపదికన, రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా మండలి ఏర్పాటైంది. రాష్ట్రాల మధ్య తలెత్తే వివాదాలను, సాధారణమైన ఉమ్మడి అంశాలను, విధానాలను చర్చించి, పరిష్కారం కనుగొనే లక్ష్యంతో మండలి పనిచేయాలి. ప్రధానమంత్రి (ప్రస్తుతం నరేంద్ర మోదీ) అధ్యక్షతన పనిచేసే అంతర్ రాష్ట్ర మండలిలో రాష్ట్రాల ముఖ్యమంత్రులు అందరూ సభ్యులే. సంవత్సరానికి మూడు పర్యాయాలు మండలి కలవాలని ఉద్దేశించబడినప్పటికీ, అలా అరుదుగా జరిగింది. దేశ సమాఖ్య విధానంలో సహకార స్ఫూర్తిని పెంపొందించాల్సిన ఈ మండలి ఎంతవరకు విజయవంతమయిందో సర్వత్రా తెలిసిన విషయమే. ఇవే కాకుండా షెడ్యూల్డ్ కులాల కొరకు జాతీయ కమిషన్, వెనుకబడిన తరగతుల కొరకు జాతీయ కమిషన్, షెడ్యూల్డ్ తరగతులవారికి జాతీయ కమిషన్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్లు... ఇలా మరికొన్ని రాజ్యాంగ సంస్థలు కూడా ఉన్నాయి. వీటిలో కొన్ని లక్ష్యాలకు అనుగుణంగా కొంతమేరకు పనిచేస్తున్నప్పటికీ ఇంకా చేయాల్సింది ఎంతో ఉన్నది. ఏదేమైనా భారత రాజ్యాంగ సంస్థలలో గుణాత్మక మార్పు రావాలి. వాటి పట్ల విశ్వసనీయత పెరగాలి. అవి తీసుకునే నిర్ణయాలు ఏకపక్షంగా ఉండకూడదు.

## స్టూడెంట్స్

వాళ్లంతా ఎటు వెళ్తున్నారు?
గుంపులు గుంపులుగా
ఎవరి ముఖాన్ని వారి అరిచేతుల్లో
దాచుకొని
స్థైర్యం ధైర్యం ఆత్మవిశ్వాసం ఆనందం
ఏమీలేక
భయం భయంగా తొందర తొందరగా
ధగధగమనే పగటి చీకటిలో
మూగ కలల వెంట.. మూకలు
మూకలుగా!

కాలేజీ క్యాంపస్సు క్యాంటీను
ప్లేగ్రౌండు లైబ్రరీ ఎక్కడ చూసినా వాళ్ళే..
బెల్లం కొట్టే రాళ్లలా!
పెద్ద పెద్ద మర్రిచెట్లలాంటి ప్రైవేటు
క్యాంపస్సుల్లో
మాటిమాటికీ కళ్లద్దాలు సర్దుకొని
వేల పేజీల పుస్తకాలు
తలవాల్చి నడుస్తున్నట్టున్నాయి
నడుములు ఒంగిన లాప్టాపులు
అప్రోచ్ రోడ్డు పక్కన చెట్టు కింద బెంచీలో
కూలబడినట్టున్నాయిజి
ఎక్కడా కరెంటు తీగల్లాంటి విద్యుత్
చైతన్యం
మచ్చుకైనా లేదు
నిలువు బొట్టుతో నిశ్శబ్దం
రాజ్యమేలుతున్న చోట
ఏ కుర్ర ప్రశ్నల సవ్వడీ కనిపించడం లేదు
జడివానల్లా కూడికయ్యే పిడికిళ్లు

వరదల్లా పోటెత్తే దేహాలు
పిడుగుల్లా గర్జించే కంఠాలు
స్వేచ్ఛాకాశాలను ఆక్రమించే మబ్బుల్ని
ఎప్పటికప్పుడు మెరుపులై చెండాడే
జెండాలు
ఇపుడేమైపోయాయి?

ఎటు చూసినా సెల్ ఫోన్లను
హిప్నటైజ్ చేస్తున్న చురుకు కళ్ళు..
కూలింగ్ గ్లాసులు పెట్టుకున్న బీరు బుడ్డీలు
ఒంటరొంటరిగా నడుస్తున్నట్టుంది
అసలు ఈ నేలనంతా వెలిగించాల్సిన
వాళ్లు..
దోపిడీ కాలాలకు ఎదురు నిలబడి
భవిష్యత్తును దారి మళ్లించాల్సిన వాళ్ళు..
వాళ్ళేమయ్యారు?

గదిలోపలి గదిలోపలి గదిలోపలి
గదిలోకి వెళ్ళి తలుపేసుకున్నట్టున్నారు
కిటికీలు కూడా మూసుకున్నట్టున్నారు
ఉద్యోగ బానిసత్వానికి సిద్ధపడి
కెరీర్ గదుల్లో తలదార్చి
మాయమైపోయారు

చల్లగా ఈ నేలనంతా
ఉల్లిబాములు నొళ్ళుకున్నాక గానీ
టీనేజర్లు ఈ నెత్తుటి నేలవంక చూసేలా
లేరు!

**- కంచరాన భుజంగరావు**

## ఆశావాహం

దేహమంతా సందేహాన్ని నింపుకుని
చేతులు చాచి వేచి ఉన్నప్పుడు..
చేరిన ఋతువులన్నీ
శిశిరమై జారిపోయాయి
ఏకాంత శిఖరమై మిగిలాను !

శ్వాసలో విశ్వాసాన్ని పొదిగి
ఆశను ఆవాహనం చేసుకోగా..
విశ్వమే వచ్చి చెంత చేరింది
ఆహ్వానించకనే ఆలింగనం చేసుకుంది
ఉత్తుంగ తరంగాల సంద్రమై నిలిచాను
మానవ జీవన సౌందర్యమై వెలిశాను!

**- డా. డి.వి.జి.శంకర రావు,**
**మాజీ ఎంపీ,**



వ్యాసుడు వాల్మీకి, మనువు , స్వామి వివేకానంద, శంకరాచార్య, రామానుజం, సర్వేపల్లి రాధాకృష్ణన్, డి డి కోశాంబి , ఆర్ యస్ శర్మ, రాహుల్ సాంకృత్యాయన్, దేవీ ప్రసాద్ చటోపాధ్యాయ , వంటి వంద మంది చేసిన పనితో సమానంగా బాబా సాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఒక్కడే చేశాడు. తన రచనలు, భారత రాజ్యాంగం, బౌద్ధ స్వీకారం తో ఆధునిక కాలాన అంబేద్కర్ ఒక్కడే అందరిని పూర్వ పక్షం చేశాడు. ఆధునిక కాలాన మూఢ విశ్వాసాల తో, వర్ణ కుల వ్యత్యాసాలతో బ్రాహ్మణిజం ఎలా మారిపోయిందంటే దాన్ని ఎంత గెలికితే అంత వ్యాపిస్తుంది. బ్రాహ్మణిజాన్ని ప్రతి రోజు గెలకకండి. దాన్ని చిన్నది చేయాలంటే అంతకన్నా పెద్ద గీత గీయాలి. బౌద్ధ రచనలు, భారత రాజ్యాంగం, అంబేద్కర్ రచనలు చదవండి. మానవ సమాజానికి ఎంత గొప్ప చేర్పు అందించారో తెలుస్తుంది.

**- బి ఎస్ రాములు**

# ప్రజల నుండి విశేష స్పందన తో మధిర టీఎస్ఆర్టీసీ

మధిర ఫిబ్రవరి 28 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాడు స్థానిక ఆర్టీసీ డిపో నందు జరిగిన డయల్ యువర్ డి. యం. కార్యక్రమం నందు ప్రయాణికులు మరియు పరిసర ప్రాంత ప్రజల నుండి విశేష స్పందన వచ్చినది. ఈ కార్యక్రమం లో మలుగుమడుగు గ్రామం నుంచి శ్రీ బుచ్చిబాబు మాట్లాడుతూ మధిర నుండి మీనవోలు మీదుగా రామన్నపాలెం వరకు బస్ సర్వీస్ ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో తిరుగున ఈ సర్వీసును ఆదాయం సరిగ్గా రాని కారణంగా రద్దు చేయడం జరిగిందని, ప్రయాణికుల కోరిక మేరకు బస్ సర్వీస్ ఏర్పాటు చేయుటకు కృషి చేస్తామని డిపో మేనేజర్ తెలియజేశారు. శ్రీ రామారావు మాట్లాడుతూ మధిర కుర్నవల్లి ఖమ్మం బస్ ఏర్పాటు



చేయవలసిందిగా కోరినారు. ప్రయాణికుల కోరిక మేరకు గతంలో ఏర్పాటు చేసిన ఈ సర్వీస్ కు రద్దు చేయడం జరిగినదని తెలియజేసినారు. పలువురు టీచర్లు, మధిర నుంచి నందిగామ కు సాయంత్రం సమయంలో బస్ సర్వీస్ ఏర్పాటు చేయవలసిందిగా కోరినారు. ప్రయాణికుల అవసరాల మేరకు త్వరలో తప్పకుండా బస్ సౌకర్యం కల్పిస్తామని తెలియజేసినారు. శ్రీ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మధిర నుంచి జమలాపురం మీదుగా మైలవరం కు సాయంత్రం సమయంలో కూడా ఒక ట్రిప్పు ఏర్పాటు చేయవలసిందిగా కోరినారు. ప్రస్తుతం నడుపుతున్న ట్రిప్పుకు ప్రయాణికుల ఆదరణ పెరిగి ఆదాయం పెరిగితే తప్పకుండా త్వరలో అదనపు ట్రిప్ ఏర్పాటు పరిశీలిస్తామని తెలియజేసినారు. మధిర నుంచి శ్రీ రామకృష్ణ మాట్లాడుతూ గతంలో మధిర డిపో నుంచి ఆపరేట్ చేసిన వివిధ రూట్ల బస్ సర్వీసులను పునరుద్ధరించాలని కోరినారు. ఈ విషయమై పై అధికారులతో సంప్రదించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిపో మేనేజర్ తెలియజేసినారు.

## ప్రీతి ఆత్మహత్యకు కారణమైన దోషులను వెంటనే శిక్షించాలిమిరియాల వెంకటరమణ గుప్తా

మధిర రూరల్ ఫిబ్రవరి 28 ప్రజా పాలన ప్రతినిధిమున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాడు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లిమిర్యాల వెంకటరమణ గుప్తాఎస్టీ సెల్ అధ్యక్షుడు లిబానోతు వెంకటరమణ నాయక్లి మాట్లాడుతూ.....

విద్యార్థుల బలిదానాలతో తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గిరిజన విద్యార్థులపై వేధింపులు ఎక్కువగా ఉన్నాయని గిరిజన విద్యార్థి ప్రీతి ఐదు రోజుల పాటు మృత్యువుతో పోరాడుతూ మృతి చెందటం చాలా బాధాకరమని అన్నారు.. గిరిజన కుటుంబానికి చెందిన ప్రీతి ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని వైద్య విద్యను కొనసాగిస్తూ సీనియర్ల వేధింపులు తట్టుకోలేక ఇలా చనిపోవడం చాలా విషాదకరం అని అన్నారు.. సీనియర్లు తనను వేధిస్తున్నారని పలు మార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని కాకతీయ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ హెచ్ఓడిని వెంటనే సస్పెండ్ చేయాలని, ఇట్టి విషయంలో స్థానిక పోలీస్ వారు విద్యాలయాల్లో ర్యాగింగ్ లని నియంత్రించలేని రాష్ట్ర ప్రభుత్వం కూడా బాధ్యత వహించాలి అని అన్నారు. ప్రీతి కుటుంబానికి న్యాయం చేసి వారి కుటుంబానికి అండగా ఉండాలని మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. మరియు ప్రీతి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# హెూటల్స్, ఫంక్షన్ విక్రయదారులుప్రభుత్వ మరియు ప్రైవేట్ హాస్టల్స్ యజమానులకు మరియు విసిరే ధోరణిని స్వస్తి చెప్పుట

మధిర రూరల్ ఫిబ్రవరి 28 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాడు మునిసిపాలిటి – ప్రజారోగ్య విభాగము హెూటల్స్, ఫంక్షన్ విక్రయదారులుప్రభుత్వ మరియు ప్రైవేట్ హాస్టల్స్ యజమానులకు మరియు విసిరే ధోరణిని స్వస్తి చెప్పుట తీసుకొనుట గురించి. లేనిచో మునిసివల్ చట్టం ననునరించి చర్యలుపై విషయముననుసరించి సూచన మరియు ద్వారా పురపాలక శాఖ తెలంగాణ, హైద్రాబాదు వారు పట్టణములోని పట్టణపరిశుభ్రత కొరకు మెరుగైన చర్యలు తీసుకొనవలసినదిగా ఆదేశములు జారీచేసియున్నారు. ప్రస్తుతం వున్న కుక్కల బెడద మరియు విస్తరించు అంటువ్యాధులను దృష్టిలో వుంచుకొని మధిర పట్టణం నందుగల నాన్ వెజ్. దుకాణాలు, ఫంక్షన్ హాళ్లు, హాస్టళ్లు,




వీధులుబహిరంగ ప్రదేశాల్లో చెత్తను పారవేసే హెూటళ్లు, రెస్టారెంట్లు, ఫంక్షన్ హాళ్లు, మాంసాహార దుకాణాలు, ఆసుపత్రులు, హాస్టళ్లు మరియు ఇతర సంస్థల వారికి తెలియజేయునది ఏమనగా! ఆహారపదార్థాలు డస్టిన్స్ వేయకుండా బయటి కాలువలలో, రోడ్లపై మరియు ఖాళీ ప్రదేశములలో చికెన్ మటన్ వేస్ట్ షాపు ముందు వేయడం వలన అక్కడ కుక్కల గుంపుగా ఏర్పాడి పట్టణ పౌరులపైన అట్టి కుక్కలు దాడిచేయడం జరుగుతున్నదని పట్టణ ప్రజలు నుండి అనేక ఫిర్యాదులు వచ్చుచున్నవి. కావున మధిర పట్టణ ప్రజల భద్రతను దృష్టిలో వుంచుకొని మధిర పట్టణములోని హెూటల్స్, ఫంక్షన్ హాల్లో మాంసాలు విక్రయదారులుప్రభుత్వ మరియు ప్రైవేట్ హాస్టల్స్ యజమానులు మిగిలిన ఆహారపదార్థాలను బయటపడవేయకుండా డస్ట్ బాక్స్ లో భద్రపరిచి మున్సిపల్ వాహనాలు వచ్చినప్పుడు వారికి ఇవ్వగలరు మరియు చికెన్, మటన్, ఫిష్ షాపుల యజమానులు చికెన్, ఫిష్, మటన్ వ్యర్థాలను టెస్ట్ బాక్స్ లో భద్రపరిచి మున్సిపల్ వాహనాలు వచ్చినప్పుడు వారికి ఇవ్వగలరు.

కావున పట్టణ పరిశుభ్రత మరియు ప్రజారోగ్యమును దృష్టిలో వుంచుకొని ఇట్టి ఆదేశములు జా?

# మిలీనియం పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం

మధిర ఫిబ్రవరి 28 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక మిలీనియం పాఠశాలలో మంగళవారం నాడు సైన్స్ దినోత్సవ సందర్భంగా ఆకట్టుకున్న విద్యార్థుల సైన్స్ ఎక్స్పో కార్యక్రమం పట్టణంలోని మిలీనియం టాలెంట్ స్కూల్ నందు మంగళవారం నాడు సైన్స్ డే వేడుకలని ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా పాఠశాల ప్రిన్సిపల్ డి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సైన్స్ పితామహుడు సర్ సి.వి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.



అనంతరం విద్యార్థినీ విద్యార్థులు పాఠశాలలో సైన్స్ ఎక్స్ కార్యక్రమం నిర్వహించి సైన్స్ విభాగానికి సంబంధించిన పలు అంశాలను ప్రదర్శించగా అవి చూపరులని ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని జీవితంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు, రాజేశ్వరి, టి.శ్రీనివాసరావు, సైన్స్ ఉపాధ్యాయులు పాషా, సురేష్, వేదా తదితరులు పాల్గొన్నారు.

# శీలం పుల్లారెడ్డి కళాశాలలో ఘనంగా సైన్స్ డే వేడుకలు

మధిర ఫిబ్రవరి 28 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాడు శీలం పుల్లారెడ్డి మెమోరియల్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో మంగళ వారం నాడు సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల డైరెక్టర్ శీలం వెంకటరెడ్డి హాజరై సి.వి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే కేక్ కట్ చేసి సైన్స్ డే సందర్భంగా విద్యార్థులందరికీ స్వీట్లు పంచిపెట్టారు అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ. విద్యార్థులందరూ సర్ సివి రామన్ ని స్ఫూర్తిగా తీసుకొని చక్కగా చదువుకొని జీవితంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాధవరెడ్డి, శ్రీహరి, సునీత, డీపీ, నాగరాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అఖిలపక్ష నాయకులకు ప్రజలకు తెలియజేయునది మున్సిపాలిటీ సుందరీకరణ చేయాలి

మధిర రూరల్ ఫిబ్రవరి 28 ప్రజాపాలన ప్రతినిధిమధిర పట్టణ మున్సిపాలిటీ కమిషనర్ రమాదేవి మాట్లాడుతూ అఖిలపక్ష నేతలకు మరియు పట్టణ ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా, మధిర పట్టణ సుందరీకరణలో భాగంగా మధిర ఆర్ ఓ బి బ్రిడ్జి క్రింద మరియు పైన పోల్స్ కి గాని వాల్ పైంట్ ల పైన గానీ మరియు మున్సిపాలిటీ కి సంబందించిన వాల్ పెయింటింగ్ లపై ఏటువంటి ఫ్లెక్సీ లు మరియు పోస్టర్లు అంటించరాదని తెలియజేయనైనది.



ఇట్టి నిబంధనలు పాటించనియెడల వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడును అని పట్టణ ప్రజలకు తెలియజేస్తునాము. మధిర పట్టణ అభివృద్ధి మరియు సుందరీకరణలో మీరందరూ భాగస్వాములు కాగలరని కోరనైనది.

# బ్రెయిన్ ట్యూమర్ ఉన్న వ్యక్తికి ఆర్థిక సహాయం

బోనకల్, ఫిబ్రవరి 28 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని జానకిపురం గ్రామంలో బీఎస్పీ బోనకల్ మండల ఉపాధ్యక్షులు కుమార్తె సాత్విక జన్మదినాన్ని పురస్కరించుకొని మానవసేవే మాధవసేవ అనే మానవతా దృక్పథంతో జానకిపురం గ్రామానికి చెందిన బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడు తున్నటువంటి గద్దల ఏడుకొండలు (సన్నీ) కి తన వంతు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. బీఎస్పీ మండల ఉపాధ్యక్షులు అంతోటి శివ ఈ సందర్భంగా మాట్లాడుతూ తోటి మనుషులకు నిస్వార్థంతో సహాయం



చేసినప్పుడు మాత్రమే మానవీయ బంధాలు విలువలు పెంపొందించిన వాళ్లం అవుతామనీ, భావితరాలకు స్ఫూర్తినిచ్చిన వాళ్ళం అవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలుక వెంకటేశ్వర్లు, బీఎస్పీ చింతకాని మండల అధ్యక్షుడు రమేష్, సురేష్, రమేష్ నాయక్, అంతోటి వంశి, కోటా, శ్రీకాంత్, స్థానిక పెద్దలు, యువత, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు నూనె గింజ పంటల సాగుపై దృష్టి సారించాలి

## కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లి ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డా, రాజేశ్వర్ నాయక్

జన్నారం, ఫిబ్రవరి 28, ప్రజాపాలన: రైతులు నూనె గింజల పంటల సాగుపై దృష్టి సారించాలని బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ రాజేశ్వర్ నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని రేండ్లగూడ గ్రామంలో కొత్తూరు నరసయ్య వేరుశనగ



పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూనె గింజల సాగు రైతుకు లాభదాయంగా ఉంటుందన్నారు. నూనె గింజల సాగు, నూనె అనేది అందరికీ నిత్యవసరమన్నారు. పంట సాగుపై కృషి విజ్ఞాన కేంద్రం సలహాలు సూచనలు పాటించాలన్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారుల సహకారం నూనె గింజల సాగు రైతులు తీసుకోవాలన్నారు. ఆధునిక విజ్ఞాని జోడించుకొని వ్యవసాయానికి జోడించుకున్నట్లయితే రైతుకు పంట దిగుబడి ఎక్కువ వస్తుందని రైతు లాభాలలో ఉంటాడని వారు తెలిపారు నూనె గింజల సాగు నూతన పద్ధతుల ద్వారా నూనె గింజల సాగు రైతులు తెలుసుకోవాలని రైతు విజ్ఞాన కేంద్రం అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి సస్యరక్షణ శాస్త్రవేత్త శ్రీ. నాగరాజు, వ్యవసాయ విస్తరణ అధికారి త్రిసంధ్య, అధికారులు, ముల్కల రాజారావు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# గోల్లకేతమ్మను దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే సంజయ కుమార్


బీరుపూర్, ఫిబ్రవరి 28 (ప్రజపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ రంగాసాగర్ రాయికల్ మండల్ కట్కాపూర్ గ్రామాల మధ్య ఉన్న గొల్లకేతమ్మ ఆలయానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని స్థానిక నాయకులు ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా



వెంటనే స్పందించి సిడిపి నిధులు ద్వార 4.80 లక్షల మంజూరు చేయగా గొల్ల కేతమ్మా ఆలయానికి విద్యుత్ సౌకర్యం కల్పించడంతో ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముప్పాల రాంచందర్ రావు కొలుముల రమణ నారపాక రమేష్ బీర్పూర్ రాయికల్ మండల ముఖ్య నాయకులు సర్పంచులు ఎంపిటిసిలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్ భౌతిక కాయానికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాళులు..

బీరుపూర్, ఫిబ్రవరి 28 (ప్రజపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ కోల్వాయి గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ పానుగంటి స్వప్న అనారోగ్యంతో మృతి చెందగా అవెు భౌతిక కాయానికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను మృతురాలి పిల్లలను జీవన్ రెడ్డి ఓదార్చారు. ఆయన వెంట ఎంపీపీ మసర్తి



రమేష్ జడ్పీటిసి పాత పద్మ పాక్స్ చైర్మన్ నవీన్ రావు వైస్ ఎంపీపీ లక్ష్మణ్ రావు చేరుపూరి శుభాష్ తదితరులు ఉన్నారు.

# దారా విష్ణు మోహన్ రావు వివాహ వార్షికోత్సవం..

తల్లాడ, ఫిబ్రవరి 28 (ప్రజా పాలన న్యూస్): తల్లాడ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త దారా విష్ణు మోహన్ రావు, రాజ్యలక్ష్మి దంపతుల 48వ వివాహ వార్షికోత్సవం మంగళవారం అన్నారుగూడెం గ్రామంలోని సాయిబాబా ఆలయంలో నిర్వహించారు. తన స్నేహితుడు, సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ మారెళ్ళ లక్ష్మణ్ రావు, విష్ణు మోహన్ రావు ఇద్దరు మంచి స్నేహితులు. ఈ నేపథ్యంలో ఇరువురుది కూడా స్వగ్రామం అన్నారుగూడెం కావడంతో ఆలయ వార్షికోత్సవానికి వచ్చిన ఆ దంపతులకు ఆయన శాలువాలు, పూలమాలతో సన్మానించి సత్కరించారు. అనంతరం విష్ణు మోహన్ రావు మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిని, పుట్టిన గడ్డని మరవకూడదని, ఈ ప్రాంత ప్రజలు చూపిస్తున్న ఆదరాభిమానాలు ఎప్పటికీ మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత, నాయకులు తుమ్మలపల్లి రమేష్, ఆలయ కమిటీ సభ్యులు పాపినేని మదనయ్య, పూనాటి సత్యం, నున్నా సాందీపులు, ఆపతి రామారావు, వెంకటేశ్వరరావు, దుగ్గినేని గోపయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అమ్రాదికుర్దులో హాథ్ సే హాథ్ జోడో దిల్ సే దిల్ జోడో

## మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ బ్యూరో 28 ఫిబ్రవరి ప్రజాపాలన : పట్టా భూమి రైతులతోపాటు కవులు రైతులకు కూడా ఎకరాకు ఏడాదికి 15వేల రూపాయలు అందజేస్తామని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మంగళవారం మోమిన్పేట్ మండల పరిధిలోని అమ్రాది కుర్దు గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో హాథ్ సే హాథ్ జోడో దిల్ సే దిల్ జోడో కార్యక్రమంలో భాగంగా గడపగడపకు తిరిగి వరంగల్ రైతు డిక్లరేషన్ను వివరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఏకకాలంలో 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేస్తామని పేర్కొన్నారు. ఇందిరమ్మ రైతు భరోసా పథకం కింద భూమిలేని ఉపాధి హామీ కూలీలకు ప్రతి ఏడాదికి 12,000 అందజేస్తామన్నారు. రైతు పండించిన పంటలన్నింటిని గిట్టుబాటు ధరకు కొంటామని హామీ ఇచ్చారు మూతపడిన చక్కెర కర్మాగారాలను తెరిపిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు పసుపు బోర్డును ఏర్పాటు చేస్తామని భరోసా కల్పించారు. పంట నష్టపోతే తక్షణమే నష్టపరిహారం అందేలా పటిష్టమైన పంటల బీమా పథకాన్ని ప్రవేశ పెడుతున్నామని వివరించారు. ధరణి పోర్టల్ ను రద్దు చేసి రైతులకు న్యాయం చేస్తామని వెల్లడించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సొమ్మును దోచేస్తున్నారని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల నెత్తిపై ధరల భారాన్ని మోపారని ఘాటుగా స్పందించారు. వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పదిమందిలో ఉంటే కనపడడని, ఆ పదిమందిని పక్కకు జరిపితేనే ఎమ్మెల్యే కనిపిస్తాడని వ్యంగ్యాస్త్రాన్ని సంధించారు. ఇద్దరు మాజీ మంత్రులు ఎన్నికల్లో పోటీపడితే మధ్యలో నుండి ఆనంద్ దూరి వచ్చాడని దెప్పి పొడిచారు. ఎమ్మెల్యే అసెంబ్లీలో తన గొంతు చించుకొని అర్చినా ఒక్క రూపాయి కూడా అభివృద్ధి కోసం తేలేదని ఎత్తిచూపారు. 44 జీవోలలో రెండు జీవోలను మాత్రమే ఎమ్మెల్యే తెచ్చాడని, వాటిని ఇంతవరకు అమలు పరచలేకపోయాడని విమర్శించాడు. రైల్వే బ్రిడ్జి నిర్మాణం కొరకు 12 కోట్లు మంజూరు మెడికల్ కాలేజ్ ఈ రెండు అమలుకు నోచుకోకపోవడం అంతరమేమిటి అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి చామల రఘుపతిరెడ్డి,

నరసింహారెడ్డి, జనార్దన్ రెడ్డి, శేఖర్ గౌడ్, గోపాల్ రెడ్డి, నాగిరెడ్డి, బాలరాజ్, ప్రకాష్, మోమిన్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ యాదవ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పర్మా రెడ్డి, వెంకటేశం, వేమారెడ్డి, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్, యాదగిరి, ప్రేమానందం, టేకుపల్లి సురేష్, అమ్రాదికుర్దు లక్ష్మారెడ్డి, మొురంగపల్లి మాణయ్య, మేకవనంపల్లి వేమారెడ్డి, మోమిన్ పేట్ సుభాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | అమీర్‌పేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | మధిర రూరల్ | 6305269141 |
| సి.మల్లేష్ | ఇబ్రహీంపట్నం | 9618028334 |
| దుంపాల రాజేష్ | మేడ్చల్ | 9000178307 |
| వై.నర్సింహులు | తాండూరు | 7207677049 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| ఎన్.బండయ్య | చేవెళ్ల | 9959032940 |
| నరేందర్ | చేవెళ్ల | 9490148304 |
| ఎం.పరమేష్ | శంకరపల్లి | 7989723793 |
| జి.అర్జున్ | శంకరపట్నం | 7386777544 |
| ఎం.యాదయ్య | చేవేళ్ల నియోజకవర్గం | 8328236516 |
| ఎం.మురళీ | షాబాద్ | 9989770468 |
| తల్లాడ బాబురావు | వైరా | 9848236015 |
| ఈశ్వర్ రవితేజ పసుపులేటి | రూరల్ మధిర | 6305269141 |
| భుక్య శ్రీనివాస్ | బోనకల్ | 8688810293 |


## కెసిఆర్ సారథ్యంలో పల్లెలు అభివృద్ధి

### ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖనాయక్


జన్నారం, ఫిబ్రవరి 28, ప్రజాపాలన: గ్రామంలోని ప్రతి వీధికి సీసీ రోడ్డు నిర్మాణం జరుగుతుందని ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీర రేఖనాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని మొర్రిగూడెం,పొన్కల్, రొటిగూడ,తిమ్మాపూర్ ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అజ్మీరా రేఖనాయక్ గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధర్వంలో ప్రతి గ్రామంలోని ప్రతి విధికి సీసీ రోడ్డు నిర్మాణాలు చేపట్టి సస్యశ్యామలం



చేశామని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో పల్లెలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. దళిత బంధు పథకం దేశానికే ఆదర్శంగా నిలిచింది అన్నారు. ప్రతి ఇంటికి కెసిఆర్ సంక్షేమ పథకం చేరుతుందని అన్నారు. అదేవిధంగా నిజామాబాదులో మేడికో సూసైడ్ విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని వారి స్వగ్రామం అయిన చింతగూడ వెళ్లి ఆ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరమశించారు, వారి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుర్రం రాజారాం రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్, వైస్ ఎంపీపీ సుతారి వినయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీపతి పద్మ, కాంతామణి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు జాడి గంగాధర్, జన్నారం ఎంపీటీసీ రియాజ్ ద్దీన్ , పోనకల్ సర్పంచ్ జక్కు భూమేష్, ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు భరత్ కుమార్, ముత్యం సతీష్, మండల ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గోరిగే మల్లేష్ తనయుడు రిసెప్షన్ లో పాల్గొన్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, హైకోర్టు జడ్జీలు

మేడిపల్లి, ఫిబ్రవరి 28 (ప్రజాపాలన ప్రతినిధి)రాష్ట్ర కురుమ సంఘం కార్యదర్శి గోరిగే మల్లేష్ కురుమ, గోరిగే నాగమణి తనయుడు జస్వంత్ కురుమ రిసెప్షన్ వేడుకలు ఉప్పల్ డిపో బాలాజీ కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ రిసెప్షన్ వేడుకలో హర్యానా రాష్ట్ర



గవర్నర్ బండారు దత్తాత్రేయ హాజరై నూతన వధూవరులు జస్వంత్ కురుమ, దీప్తి ఆకాంక్షలను ఆశీర్వదించారు. గోరిగే మల్లేష్ తనయుడు జస్వంత్ కురుమ విందు కార్యక్రమంలో హైకోర్టు జడ్జీలు జస్టిస్ కే శరత్, జస్టిస్ జె శ్రీనివాస్ రావు, తెలంగాణ ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ బి వినోద్ కుమార్, తెలంగాణ డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సోమ భరత్ కుమార్, రైల్వే బోర్డ్ మెంబర్ గోరిగే కృష్ణలతోపాటు జడ్జిలు, న్యాయమూర్తులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## దిరిశాల భద్రయ్య సేవలు మరువలేనివి..

### టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మానవతారాయ్..

తల్లాడ, ఫిబ్రవరి 28 (ప్రజా పాలన న్యూస్): జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, అన్నారుగూడెం గ్రామ అభివృద్ధికి స్వర్గీయ దిరిషాల భద్రయ్య చేసిన సేవలు మరువలేనివని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానవతారాయ్ అన్నారు.



అన్నారుగూడెంలో సాయిబాబా 15వ వార్షికోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆలయ అభివృద్ధి కోసం ఆనాడు భద్రయ్య అనేకమంది దాతల సహకారంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ఆయన మరణం పార్టీకి తీరనిలోటని, ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలు పాటుపడాలని పిలుపునిచ్చారు. అనంతరం మానవతారాయిని ఆలయ కమిటీ చైర్మన్ మారెళ్ళ లక్ష్మణరావు, కాంగ్రెస్ నాయకులు శాలువాలు పూలమాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి రమేష్, సాందీపులు, పునాటి సత్యం, దుగ్గని గోపయ్య, పాపిని మధు,మల్లిడి శేషయ్య,ఆపద రామారావు, తదితరులు పాల్గొన్నారు

## ఎస్సారెస్పీ స్థలంలో అక్రమ షెడ్డు నిర్మాణానికి అడ్డగింత

శంకరపట్నం ఫిబ్రవరి 28 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం కరీంపేట గ్రామంలో ఎస్సారెస్పీకి చెందిన స్థలంలో ఆ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి షెడ్డు నిర్మాణం చేపట్టగా మంగళవారం



గ్రామస్తులు అడ్డుకున్నారు. అక్కడ కొద్దిసేపు ఘర్షణ వాతావరణం ఏర్పడగా కేశవపట్నం పోలీస్ శాఖ పిసి కుమార్ ఘర్షణను సద్దుమణిగేలా చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు మెరుగు శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పటికైనా ఎస్సారెస్పీ అధికారులు వెంటనే అక్రమ నిర్మాణాన్ని అక్కడ నుంచి పూర్తిగా తొలగించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ నాయకులు బొజ్జ నాంపల్లి, రాజయ్య, మెరుగు రాజు, బొజ్జ రవి, బొజ్జ లింగయ్య, రమేష్, సమ్మయ్య, మెరుగు నారాయణ, బొజ్జ సంపత్, తదితర గ్రామస్తులు ఈ అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్నారు.

## శంకరపట్నంలో బిజెపి ఆధ్వర్యంలో రాస్తారోకో

శంకరపట్నం ఫిబ్రవరి 28 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండల కేంద్రంలో మంగళవారము బీజేపీ శంకరపట్నం మండల ఎస్టీ మోర్చా అధ్యక్షుడు బిజిలి సారయ్య అధ్వర్యంలో కరీంనగర్-వరంగల్ ప్రధాన రహదారి పై నిరసనగా రాస్తారోకో చేసారు. వరంగల్ కాకతీయ వైద్య కళాశాల గిరిజన పిజి విద్యార్థిని ప్రీతి తన సీనియర్, తెలంగాణ



హెూం మంత్రి మెహమూద్ అలీ బంధువు సైఫ్ వేధింపులకి తట్టుకోలేక ఆత్మహత్య చేసోని మరనించిగా రాష్ట్ర ప్రభుత్వం నిందితున్ని కాపాడకుండ కఠినంగా శిక్షించాలనీ డిమాండ్ చేస్తు నిరసన రాస్తారోకో కార్యక్రమము చెపట్టారు. ఈ కార్యక్రమములో బీజేపీ శంకరపట్నం మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్, జిల్లా ఉపాధ్యక్షులు మాడ వెంకట్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అలువెలి సమ్మిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు అంతం రాజి రెడ్డి, జంగ జైపాల్, జిల్లా సీనియర్ నాయకుడు దండు కొమురయ్య, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు ఎలుకపల్లి సంపత్, దాసరపు నరేందర్, ఉపాధ్యక్షులు పెసరి అర్జున్, కార్యదర్శి దాసరి సంపత్, ఎస్టీ మోర్చా మండలం ప్రధాన కార్యదర్శి లోకిని కుమారస్వామి, ఉపాధ్యక్షులు తిరుపతి సదయ్య, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి రెడ్డి రమణ రెడ్డి, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు గౌరవేణి శ్రీను, ప్రధాన కార్యదర్శి నిమ్మశెట్టి సంపత్, బిజెవైఎం మండల అధ్యక్షులు బొడిగె నరేష్, ఉపాధ్యక్షులు నూనె కొండల్ రెడ్డి, నాయకులు పల్లె శివారెడ్డి, కోమల్ రెడ్డి, బడుగు రవి, మడ్డి సాయితేజ దున్నపోతుల కుమార్ తదితరులు పాలుగొన్నారు

# వెజ్, నాన్ వెజ్ మార్కెట్ యార్డు నిర్మాణ పనులు పరిశీలన

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి



వికారాబాద్ బ్యూరో 28 ఫిబ్రవరి ప్రజాపాలన : కొడంగల్ పట్టణంలోని పట్టణ ప్రకృతి వనం, నర్సరీ, కంటి వెలుగు శిబిరం, డయాలసిస్ సెంటర్లను జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తపరిచారు. మంగళవారం పట్టణంలో రెండు ఎకరాల స్థలంలో నిర్మించ తలపెట్టిన వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ యార్డ్ పనుల పురోగతిని పరిశీలించి అవసరమైన ఇసుక అందించడం జరుగుతుందని, పనులను నిరంతరంగా కొనసాగిస్తూ నాణ్యమైన పనులు చేపట్టి ఏప్రిల్ మాసాంతం వరకు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రకృతి వనం,నర్సరీలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తపరిచారు. చెట్లకు సాసరింగ్ చేసి వేసవిలో ప్రతిరోజు నీరు పట్టాలన్నారు. హరితహారంలో నాటే మొక్కలు కనీసం 8-10 సైజు ఉండాలని సూచించారు. వచ్చే హరితహారం లో నాటేందుకు నర్సరీకి అవసరమైన 41 వేల మొక్కలను అందుబాటులో ఉంచాలని అన్నారు.

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని కలెక్టర్ ఈ సందర్భంగా సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు శిబిరాలలో ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకునేలా ఆశాలు, ఏఎన్ఎం లను ఇంటింటికి పంపి అవసరమైన ప్రజలను గుర్తించి క్యాంపులకు తీసుకురావాలన్నారు. శిబిరంలో ప్రజలకు అందుతున్న కంటి అద్దాలు, సేవల పట్ల ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించి వైద్య సేవలు పొందుతున్న రోగులను పలకరించారు. వారికి అందుతున్న సేవలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వివిధ విభాగాలను సందర్శించి పరిశీలించారు. పట్టణంలో లక్ష్యాలకు అనుగుణంగా వైద్యుల పని చేయాలని, ఇక్కడ ప్రజలు వైద్య చికిత్సలకు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా మంచి వైద్య సేవలు అందించాలన్నారు. పట్టణంలో ఉన్న 22 మంది డయాలసిస్ పేషెంట్లకు సోమవారం నుండి నిరంతరంగా నాణ్యమైన డయాలసిస్ సేవలు అందించాలన్నారు. కొత్తగా నిర్మితమవుతున్న మున్సిపల్ కార్యాలయంలో నిర్మాణపు పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులను ఆపకుండా నిరంతరంగా నిర్వహించి మే మాసంతము వరకు పనులను పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించారు. రికార్డు రూమ్ లో రికార్డులు సరిగా ఉన్నాయా అని సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అక్కడికి చేరుకున్న పలువురు ప్రజల నుండి వివిధ సమస్యలపై విజ్ఞప్తులను కలెక్టర్ స్వీకరించారు. అయ్యే పనులు అవుతాయని కాని పనులు కావని స్పష్టంగా వారికి తెలియజేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పాండు, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ లతో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీలలో మొదటి ప్రాధాన్యంగా పారిశుద్ధ్యం పనులు చేపట్టాలన్నారు. గ్రామాలలోని రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతిరోజు మురికి కాలువలను పరిశుభ్రం చేసి నీరు నిలవకుండా ఉంచాలన్నారు. రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. వేసవిలో గ్రామ పంచాయతీలోని ప్రతి హ్యాబిటేషన్ కు మిషన్ భగీరథ సాగునీరు సమృద్ధిగా అందించాలన్నారు. మిషన్ భగీరథ నీరు అందకుంటే ప్రత్యామ్నాయ మార్గాలు ఇప్పటి నుండి చూసుకొని వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా పరిష్కరించుకోవాలని అన్నారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రతి మూడు రోజులకు ఒకసారి క్లోరినేషన్ చేయాలని, నీరు సక్రమంగా అందుతున్నాయా లేదా పరిశీలించుకోవాలని అన్నారు. హరితహారంలో నాటిన మొక్కలు వేసవికాలంలో చనిపోకుండా చూడాలని, ప్రతిరోజు ట్యాంకర్ల ద్వారా నీరు పట్టాలని అన్నారు. మొక్కలు ఉండిపోతే సంబంధిత సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. నర్సరీలలో లక్ష్యం మేరకు మొక్కలు పెంచాలని, ఖాళీ బ్యాగులు కనిపించవద్దని అన్నారు. అన్ని వైకుంఠధామాలను వినియోగంలోకి తీసుకురావాలని, మరుగుదొడ్లు, నీటి సదుపాయాలు కల్పించాలని సూచించారు. వైకుంఠధామాలలో ఖాళీగా ఉన్న స్థలంలో మొక్కలు పెంచి అందంగా తీర్చిదిద్దాలన్నారు. గ్రామాలలో తడి పొడి చెత్తను 100 శాతం సేకరించాలని కంపోస్టు షెడ్ల ద్వారా ఎరువుల తయారీ చేపట్టాలని, సూచనలు అన్నింటిని తూచా తప్పకుండా పాటించాలని ఆదేశించారు. తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, పల్లె ప్రకృతి వినాలను అందంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఇందులో వచ్చే వారికి ఆహ్లాదకర వాతావరణం ఏర్పడాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతిరోజు అటెండర్లతో కార్యాలయాలలో పరిశుభ్రత పనులు చేయించాలని అన్నారు. కార్యాలయ ఆవరణలో ఉన్న మొక్కలను ప్రతిరోజు నీరు పోసి సంరక్షించాలని, అవెన్యూ ప్లాంటేషన్ వద్ద పిచ్చి మొక్కలను తొలగించి మొక్కలకు సాసరింగ్ చేసి ప్రతిరోజు ట్యాంకర్ల ద్వారా నీరు పట్టాలని అన్నారు. రోడ్డు ప్రక్కన గల మొక్కలు తగలబడకుండా చూసుకోవాలి అన్నారు. గ్రామాలలో టాక్స్ కలెక్షన్ 100 శాతం పూర్తి చేయాలని సూచించారు. రేషన్ షాపుల ద్వారా నిర్ణీత సమయంలో ప్రజలకు సరుకులు అందే విధంగా చూడాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని, పాఠశాలలో విద్యార్థులకు మంచి విద్యను అభ్యసించాలని ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని సూచించారు. మెనూ ప్రకారంగా మిడ్ డే మీల్స్ అందించాలని, పిల్లల పట్ల నిర్లక్ష్యం వాయించరాదని సూచించారు. గ్రామాలలో నాణ్యమైన నిరంతర విద్యుత్ అందించి, ప్రమాదకర స్తంభాలు తీగలను గుర్తించి ఎప్పటికప్పుడు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద ప్రతి గ్రామ పంచాయతీలో లేబర్ మొబిలైజేషన్ పక్కగా జరగాలన్నారు. ఎన్ ఆర్ ఇ జి ఎస్ క్రింద చేపట్టే పనులు గ్రామానికి ఉపయోగకరంగా ఉండాలని సూచించారు. సులభంగా పనులు కావని, కష్టపడితేనే పనులు అవుతాయని ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా మంచి పనులు చేపట్టాలని అన్నారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు అన్ని పనులు చేపట్టి పూర్తి చేయాలన్నారు. అవసరమైన ఇసుక అందించడం జరుగుతుందని తెలియజేశారు. పనులు అన్నిటిని వేగవంతం చేసి సీసీ రోడ్ల పనులు పూర్తి చేయాలన్నారు. అధికారులందరూ సమయానికి విధులకు హాజరుకావాలని, అటెండెన్స్ యాప్ ను తప్పకుండా వాడాలని అన్నారు. తిరిగి కొడంగల్ కు మళ్లీ వచ్చినప్పుడు పైన తెలిపిన పనులను పరిశీలించడం జరుగుతుందని, బాగా చేసిన వారిని అభినందిస్తానని, పని చేయని వారిపై తీవ్ర చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఉషారాణి, తాసిల్దార్ బుచ్చయ్య, మున్సిపల్ డి ఈ రంగనాథం, ఏ ఇ ఖాజా హుస్సేన్, డాక్టర్ కె వి ఎన్ మూర్తి, వేద శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వండి.

## -పదిహేనవ రోజుకు చేరుకున్న బూపోరాటం.

## -ఆదుకోవాలని ఎమ్మెల్యే కాలే యాదయ్యకు సిపిఐ నాయకులు విజ్ఞప్తి.



చేవెళ్ల ఫిబ్రవరి 28, (ప్రజాపాలన):- రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలో పేదవాళ్లు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య సిపిఐ నాయకులు ప్రజలతో కలిసి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య ను ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కలిసి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలు ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని ఇళ్ల స్థలాలు కావాలని పోరాడుతున్న ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం తగదని ఆయన అన్నారు. మండుటెండలో గుడిసెలు వేసుకొని మంచి నీళ్లు లేకపోయినా తిండి తిప్పలు మానేసి గుడిసెల కోసం కట్టుకున్న భర్తను పిల్లలను వదిలేసి పోరాడుతున్న మహిళల పట్ల ఈ ప్రభుత్వానికి కనికరం లేకపోవడం బాధాకరమని ఆయన విమర్శించారు. గుడిసెల కు పట్టాలిచ్చే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని ఎలాంటి ఆటంకాలు సృష్టించిన పోరాటపాటి మధ్య గుడిసెల పోరాటం కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. పేదలకు పట్టాలు వచ్చేవరకు పోరాడి జైలు కన్నా వెళ్తాము గాని పోరాటాన్ని ఆపేది లేదని ఆయన మరోసారి ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రామస్వామి ఎం ప్రబులింగం బి కే యం యు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య అధ్యక్షుడు అంజయ్య ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ సిపిఐ మండల కార్యదర్శి సత్తిరెడ్డి ఏఐకేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ షౌరీలు మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మంజుల మాధవి విజయమ్మ మండల బి కే ఎం యు కార్యదర్శిమల్లేష్ ఏఐటియుసి మండల అధ్యక్షుడుశివ ప్రధాన కార్యదర్శి శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఉద్యోగుల 3 రోజుల సమ్మెను విజయవంతం చేయండి...

## సీఐ టియు మండల కన్వీనర్పోచమోని కృష్ణ..



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి తేదీ 28ప్రజాపాలన ప్రతినిధి: రేపటి నుండి జరిగే అంగన్వాడీ ఉద్యోగుల 3 రోజుల రాష్ట్ర వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని %జఱబ% మంచాల మండల కన్వీనర్

పోచమోని కృష్ణ పిలుపునిచ్చారు. మార్చి 1, 2,3 తేదీలలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త సమ్మె చేపట్టడం జరిగిందని చెప్పారు. ఈ మూడు రోజులు అంగన్వాడీ సెంటర్స్ కు తాళం వేసి విధులు నిర్వహించకుండ టీచర్స్, హెల్పర్స్, మినీ వర్కర్స్ అందరూ కలిసి సమ్మెలో పాల్గొనాలని ఆయన అన్నారు.

మార్చ్ 1,2 తేదీలలో ప్రాజెక్టు కేంద్రాల వద్ద 36 గంటల ధర్నా వంటా వార్పు ఉంటుందని చెప్పారు. 3 వ తేదీ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా ఉంటుందనీ అన్నారు. రాష్ట్ర వ్యాప్త సమ్మెను జయప్రదం చేస్తేనే ప్రభుత్వం దిగివచ్చి సమస్యల పరిష్కారం కోసం ముందుకు వస్తుంది. కావున సమ్మె లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం కృషి చేయాలని కోరారు.

## మార్చి 5న చిత్రలేఖన పోటీలు

మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 28, ప్రజాపాలన : జూనియర్ ఛాంబర్ ఇంటర్ నేషనల్ మంచిర్యాల వారి ఆధ్వర్యంలో మార్చి 5 వ తేదీన జిల్లా స్థాయి లో చిత్రలేఖన పోటీలు నిర్వహించడం జరుగుతుందని జె సి ఐ మంచిర్యాల ప్రెసిడెంట్ ఆరుముళ్ళ రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ విభాగాల్లో

1వ తరగతి నుండి 3 వ తరగతి విభాగం లో మై ఫెవరాటే కార్టూన్ క్యారెక్టర్ అనే అంశం, 4వ తరగతి నుండి 6 వ తరగతి విభాగము లో క్లీన్ ఇండియా సేవ్ ద ట్రీస్ అనే అంశం,7వ తరగతి నుండి 9వ తరగతి విభాగం లో సేవ్ ద నేచర్, ఎలక్ట్రిసిటీ అనే అంశాలలో పిల్లలకు జిల్లా స్థాయిలో పోటీలు నస్పూర్ లోని శ్రీరామచంద్ర మిషన్ మనోరంజన్ సముదాయ్

సి.ఈ.ర్ క్లబ్ ఎదురుగా ఉంటుందని అన్నారు. వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్స్ జె సి వెంకటేష్ ప్రాజెక్ట్ చైర్మెన్ 9676036829, 9985512134. ఈ అవకాశాన్ని జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## పురపాలక సాదారణ సమావేశం లో పలు అంశాలపై చర్చ

లక్షెట్టిపేట, ఫిబ్రవరి 28, ప్రజాపాలన:: లక్షెట్టిపేట పట్టణ పురపాలక కార్యాలయంలో మంగళ వారం మున్సిపల్ చైర్ పర్సన్ నల్మాసు కాంతయ్య అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో హరిత హారం 2023-24 ఆర్థిక సం,, నకు గాను కార్యాలయము లోని నర్సరీ, వీకర్ సెక్షన్ వద్ద నర్సరీ



సత్య సాయి నగర్ లోని నర్సరీలకు గ్రీన్ షెడ్ ఏర్పాటు, రెండు పారిష్యుద్ధ వాహనముల రిపేర్, డంపింగ్ యార్డ్ వద్ద వీకర్ సెక్షన్ వద్ద నూతనంగా నిర్మాణం చేసిన రోడ్డు డివైదర్ మధ్యలో మోరం పోసి మొక్కలు నాటుట గురించి చర్చించి ఆమోదించారు ఈ కార్యక్రమము లో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ , కౌన్సిల్ సభ్యులు , కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ మేనేజర్ శ్రీహరి రాజశేఖర్ మున్సిపల్ ఇంజనీర్ ఎం.శ్రుతి వర్క్ ఇన్స్పెక్టర్ , ఎన్విన్మెంటల్ ఇంజనీర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నాగేశ్వరావును ఘనంగా సన్మానించిన ఆర్ పీ ఐ

హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ): దివ్యాంగుల హక్కుల కోసం అహర్నిశలు పోరాటం చేసి ఇటీవలే రైల్వే బోర్డు మెంబర్ గా నియమితులైన కొల్లి నాగేశ్వరరావును రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా మంగళవారం ఘనంగా సన్మానించింది. అమీర్పేటలో ని హొటల్లో



ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్.పీ.ఐ తెలుగు రాష్ట్రాల కన్వీనర్ పేరం శివ నాగేశ్వరరావు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఓవైపు అంగవైకల్యం, మరోవైపు పేద వర్గాలలో జన్మించిన కొల్లి నాగేశ్వరరావు అంచలంచలుగా ఎదుగుతూ రైల్వే బోర్డు సభ్యుడిగా ఎంపిక కావడం ఎంతో గర్వకారణంగా ఉందని అన్నారు.

పేద వర్గాలకు తన వంతు సహకారం అందిస్తానని కొల్లి నాగేశ్వరరావు అన్నారు.

ఎన్నో కష్టాలు ఎదుర్కొన్న తనను గుర్తించి రైల్వే బోర్డు మెంబర్ లో అవకాశం కల్పించడం ఎంతో సంతోషంగా ఉందని కొల్లి నాగేశ్వరరావు అన్నారు. క్రింది వర్గాల స్థితి గతులు తెలిసిన తాను ఆయా వర్గాల అభ్యున్నతికి పాటు పడతానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రత్న ప్రసాద్, మమతా గౌడ్, సురేందర్ గౌడ్, అశోక్ యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సమైక్య స్త్రీ శక్తి భవనం పూర్తి చేసి ఇవ్వాండి .

లక్షెట్టిపేట, ఫిబ్రవరి 28, ప్రజాపాలన: ప్రజాపక్షం లక్షటిపెట్ మండలంలోని మహిళ సమైక్య స్త్రీ శక్తి భవనం అసంపూర్తిగా ఉంది పూర్తి చేసి ఇవ్వాలని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావుకు తన నివశంలో శ్రీసాయి ప్రగతి మండల మహిళ సమైక్య సభ్యులు



వినతిపత్రం ఇచ్చారు ఈ భవనం పూర్తి కాకపోవడంతో మా మీటింగులు ప్రభుత్వ కార్యాలపాలకు ఇబ్బందిగా ఉంటుందని అంతేకాకుండా వర్షాలకు గోడలు డోర్లు తడిసి కూలిపోయే ప్రమాదం ఉందని దీన్ని పూర్తి చేసి ఇవ్వాలని వినతిపత్రం పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు జెమున కార్యదర్శి స్వాతి కోశాధికారి లక్ష్మి ఏపీఎం లక్ష్మి సిసిలు లచ్చన్న వసంతలక్ష్మి సుమలత సురేందర్ తదితరులు పాల్గొన్నారు

## హెూమియో శిబిరాన్ని ప్రారంభించిన చైర్మన్ ప్రదీప్ రెడ్డి..

తల్లాడ, ఫిబ్రవరి 28 (ప్రజా పాలన న్యూస్): మండల పరిధి కుర్నవల్లిలో మంగళవారం ఏర్పాటుచేసిన ఉచిత హెూమియోపతి వైద్య శిబిరం విజయవంతమైంది. స్థానిక సర్పంచ్ ఆయిలూరి లక్ష్మి, సొసైటీ చైర్మన్ ఆయిలూరి ప్రదీప్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా హెూమియోపతి వైద్యులు డాక్టర్ నీలిమ, శ్రీనివాస్ నాయక్ ,దీపిక రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోతురాజు వెంకటయ్య, ప్రధానోపాధ్యాయుడు సేలం శ్రీనివాస్ రెడ్డి, ఆయిలూరి శివారెడ్డి, ఆరోగ్య పాల్గొన్నారు.





# మహేష్ 28.. ఆ వార్తలు పూర్తిగా ఫేక్ అట ?

సూపర్ స్టార్ మహేష్ బాబుతో మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తెరకెక్కిస్తున్న మహేష్ 28వ మూవీ పై సూపర్ స్టార్ ఫ్యాన్స్ తో పాటు ఆడియన్స్ లో కూడా భారీ స్థాయి అంచనాలు నెలకొని ఉన్న సంగతి తెలిసిందే. పూజా హెగ్డే, శ్రీలీల హీరోయిన్స్ గా నటిస్తున్న ఈ మూవీని హారికా హాసిని క్రియేషన్స్ వారు భారీ స్థాయిలో నిర్మిస్తుండగా థమన్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ ఫ్యామిలీ




యాక్షన్ కమర్షియల్ ఎంటర్టైనర్ లో రమ్య కృష్ణ, ప్రకాష్ రాజ్, జగపతి బాబు, హైపర్ ఆది వంటి వారు కీలక పాత్రలు చేస్తుండగా పీఎస్ వినోద్ ఫోటోగ్రఫి అందిస్తున్నారు. అయితే విషయం ఏమిటంటే, ఈ మూవీ లోని ఒక ముఖ్య పాత్ర కోసం బాలీవుడ్ నటి భూమి ఫడ్నేకర్ ని తీసుకుంటున్నారు అంటూ కొద్దిరోజులుగా పలు మీడియా మాధ్యమాల్లో కథనాలు ప్రచారం అవుతున్నాయి. అయితే ఈ విషయమై మహేష్ 28 టీమ్ నుండి అందుతున్న న్యూస్ ప్రకారం ఆ వార్తల్లో ఏ మాత్రం వాస్తవం లేదని తెలుస్తోంది. కాగా ఈ మూవీని అన్ని కార్యక్రమాలు ముగించి పక్కాగా ఆగష్టు 11న విడుదల చేసేలా మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

## వేగంగా పవన్ - సాయి తేజ్ మూవీ షూటింగ్!



స్టార్ హీరో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, సుప్రీం హీరో సాయి ధరమ్ తేజ్ లు ప్రధాన పాత్రల్లో నటుడు, దర్శకుడు సముద్ర ఖని దర్శకత్వం లో ఒక సినిమా తెరకెక్కుతున్న సంగతి అందరికీ తెలిసిందే. తమిళం లో సూపర్ హిట్ అయిన వినొదయ సీతం చిత్రానికి ఇది అధికార రీమేక్. అంతేకాక తమిళం లో డైరెక్ట్ చేసిన సముద్ర ఖని, తెలుగు లో కూడా డైరెక్ట్ చేయడం విశేషం. ఈ చిత్రం కి సంబంధించిన షూటింగ్ షురూ అయిన సంగతి అందరికీ తెలిసిందే. చిత్ర యూనిట్ విరామం లేకుండా, వేగవంతం గా షూటింగ్ చేస్తున్నట్లు మేకర్స్ తాజాగా ఒక పోస్ట్ చేయడం జరిగింది. డైరెక్టర్ సముద్ర ఖని యాక్షన్ మోడ్ లో ఉన్నట్లు ఒక ఫోటో షేర్ చేశారు. తుఫాన్ లాంటి అప్డేట్స్ సిద్ధం గా ఉన్న విషయాన్ని వెల్లడించారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, తన మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ తో చేస్తున్న చిత్రం కావడం తో ప్రేక్షకుల్లో, అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఈ చిత్రం పై భారీ అంచనాలు ఉన్నాయి.

## శ్రీవిష్ణు "సామజవరగమన" గ్లింప్స్!




టాలీవుడ్ యంగ్ హీరో శ్రీ విష్ణు హీరోగా రామ్ అబ్బరాజు దర్శకత్వం లో తెరకెక్కుతున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ సామజవరగమన. ఈ చిత్రం కి సంబంధించిన గ్లింప్స్ ను నేడు మేకర్స్ రిలీజ్ చేయడం జరిగింది. 33 సెకండ్ల ఈ గ్లింప్స్ ఆసక్తికరం గా, ఫన్ రైడ్ గా సాగింది. శ్రీ విష్ణు కి లవ్ లో కొత్త ప్రాబ్లం ఉన్న విషయాన్ని వీడియో లో వెల్లడించారు. అయితే గ్లింప్ తోనే సినిమా పై ఆసక్తి పెంచేశారు మేకర్స్. ఈ చిత్రం లో రెబా మోనికా హీరోయిన్ గా నటిస్తుండగా, జాన్, నరేష్, సుదర్శన్, శ్రీకాంత్ అయ్యంగార్, వెన్నెల కిషోర్, రఘుబాబు, రాజీవ్ కనకాల, దేవి ప్రసాద్, ప్రియ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. %ాఖ% ఎంటర్ టైన్మెంట్స్ మరియు హాస్య మూవీస్ పతాకాల పై నిర్మిస్తున్న ఈ చిత్రానికి గోపి సుందర్ సంగీతం అందిస్తున్నారు.

## టైటిల్ కాన్సెప్ట్ పోస్టర్ తో వచ్చిన 'మంగళవారం'




దర్శకుడు అజయ్ భూపతి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా 'మంగళవారం'. ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై స్వాతి గునుపాటి, సురేష్ వర్మ .ఎం, 'A క్రియేటివ్ వర్క్స్' పతాకంపై అజయ్ భూపతి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. నిర్మాతగా అజయ్ భూపతి తొలి చిత్రమిది. దీంతో ఆయన ప్రొడక్షన్ హౌస్ స్టార్ట్ చేశారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లోరూపొందుతున్న చిత్రమిది. ఈ రోజు టైటిల్ వెల్లడించడంతో పాటు కాన్సెప్ట్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు అజయ్ భూపతి మాట్లాడుతూ "కాన్సెప్ట్ బేస్డ్ చిత్రమిది. ఇప్పటి వరకు ఇండియాలో ఎవరూ ప్రయత్నించనటువంటి కొత్త జానర్ సినిమా. 'మంగళవారం' టైటిల్ ఎందుకు పెట్టామనేది సినిమా చూస్తే తెలుస్తుంది. సినిమాలో 30 పాత్రలు ఉన్నాయి. ప్రతి పాత్రకూ కథలో ప్రాముఖ్యం ఉంటుంది. ప్రతిదీ ఇంపార్టెంట్ క్యారెక్టరే" అని అన్నారు. నిర్మాతలు స్వాతి గునుపాటి, సురేష్ వర్మ .ఎం మాట్లాడుతూ "మాది పాన్ ఇండియా సినిమా కాదు, సౌత్ ఇండియన్ సినిమా. 'ఆర్ఎక్స్ 100'తో అజయ్ భూపతి ఆడియన్స్‌ను ఎలా సర్‌ప్రైజ్ చేశారో, ఈ సినిమాతోనూ అదే విధంగా సర్‌ప్రైజ్ చేస్తారు. కాన్సెప్ట్ %ఆ% కంటెంట్ అంత స్ట్రాంగ్‌గా ఉంటాయి. 'కాంతార' ఫేమ్ అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. చిత్రీకరణ ఇటీవల ప్రారంభించాం. నటీనటుల వివరాలు త్వరలో వెల్లడిస్తాం" అని చెప్పారు.

## క్రాంతికి రామ్ చరణ్ సినిమా ?



క్రేజీ డైరెక్టర్ శంకర్ – మెగా పవర్ స్టార్ 'రామ్ చరణ్ తేజ్' కాంబినేషన్ లో రాబోతున్న పాన్ ఇండియా సినిమా ఆర్‌సి15. రామ్ చరణ్ కెరీర్లో 15వ సినిమాగా ఇది తెరకెక్కుతుంది. ఐతే, తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్ పై కొత్త అప్ డేట్ వినిపిస్తోంది. ఈ సినిమాని 2024 సంక్రాంతికి థియేటర్లలోకి తీసుకురావడానికి మేకర్స్ ప్లాన్ చేస్తునట్టు టాక్ నడుస్తోంది. ఐతే, ఈ వార్త పై ఇంతవరకూ ఎలాంటి అధికారిక అప్ డేట్ లేదు. ఇక ఈ సినిమా పీరియాడిక్ పొలిటికల్ డ్రామా. ఇక ఈ సినిమాలో రామ్ చరణ్ తన కెరీర్ లోనే బెస్ట్ లుక్‌లో కనిపించబోతున్నాడు. వెరీ స్టైలిష్ లుక్ లో విభిన్న శైలితో చరణ్, ఈ సినిమాలోనే ప్రధాన హైలైట్ గా నిలుస్తాడట. పైగా ఈ సినిమాలో చరణ్ ద్విపాత్రాభినయం చేస్తున్నాడు. వీటిలో ఒక పాత్రలో గ్రామీణ యువకుడిగా, మరో పాత్రలో సూపర్ స్టైలిష్ గా కనిపిస్తాడట. ఐతే ఈ సినిమాలో ఓ విప్లవ నాయకుడి పాత్ర ఉందని, ఈ పాత్ర చరణ్ పాత్రకు గురువు పాత్ర అని.. పోరాటం ద్వారానే దేశంలో అవినీతిని తరిమి కొట్టవచ్చు అని నమ్మి, అది ఆచరణలో పెట్టే నాయకుడు పాత్ర అని.. ఈ పాత్ర కోసం ఓ సీనియర్ హీరో కనిపించే ఛాన్స్ ఉందని తెలుస్తోంది.

## బాలయ్య సినిమా పై ఇంట్రెస్టింగ్ అప్ డేట్




నందమూరి బాలకృష్ణ – సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కలయికలో సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా తెలంగాణ నేపథ్యంలో ఓ భారీ యాక్షన్ మూవీగా రాబోతుంది. పైగా ఈ సినిమాలో బాలయ్య పూర్తిగా తెలంగాణ మాండలికంలో డైలాగ్ లు చెప్పబోతున్నారు. అలాగే బాలయ్య క్యారెక్టర్ వెరీ పవర్ ఫుల్ గా ఉంటుందని, ముఖ్యంగా 60 ఏళ్ల వ్యక్తిగా బాలయ్య గెటప్ అండ్ సెటప్ అదిరిపోతోందని టాక్ నడుస్తోంది. ఇక కథ విషయానికి వస్తే.. ముప్పై ఏళ్ల వయసులో ఆవేశంలో చేసిన గొడవల కారణంగా హీరోకి 14 ఏళ్లు శిక్ష పడుతుందట. అలా జైలు నుంచి అరవై ఏళ్ల వయసులో విడుదలైన హీరో జీవితంలో చోటు చేసుకునే సంఘటనల ఆధారంగా ఈ సినిమా సాగుతుందట. బాలయ్య క్యారెక్టర్ వెరీ పవర్ ఫుల్ గా ఉన్నప్పటికీ.. మరోవైపు ఆ పాత్ర తాలూకు ఆలోచనలు, యాక్టివిటీస్ వెరీ ఫన్నీగా సాగుతాయట. మొత్తానికి అనిల్ – బాలయ్య కలయికలో సినిమా అనగానే ఈ సినిమా పై భారీ అంచనాలు క్రియేట్ అయ్యాయి.



## కమల్ కి విలన్ ఆ తెలుగు కమెడియనే !

విజువల్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ హీరోగా తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ భారతీయుడు 2. ప్రస్తుతం చెన్నైలో ఈ సినిమా షూటింగ్ జరుగుతోంది. ఐతే, ఈ సినిమాలో టాలీవుడ్ కమెడియన్ వెన్నెల కిశోర్ కూడా నటిస్తున్న సంగతి తెలిసిందే. భారతీయుడు 2లో వెన్నెల కిశోర్ నెగటివ్ రోల్‌లో కనిపించనున్నా డని టాక్. వెన్నెల కిశోర్ పాత్ర గురించి ఇంకా అదనపు వివరాలు తెలియాలంటే మరికొంత కాలం ఆగాల్సిందే. ఇక ఈ సినిమాలో ఇంటర్వెల్ లో కమల్ హాసన్ నటన సినిమాకే హైలైట్ గా నిలుస్తోందట. కాగా ఇప్పటికే చాలా వరకు షూటింగ్ జరుపుకున్న 'భారతీయుడు 2'లో కాజల్ అగర్వాల్ కీలక పాత్రలో నటిస్తోంది. అలాగే రకుల్ ప్రీత్ సింగ్ కూడా మరో కీలక పాత్రలో నటిస్తోంది. అలాగే ప్రియా భవానీ శంకర్, బాబీ సింహా, సముద్రఖని తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించనున్న ఈ భారతీయుడు 2 రన్ టైం 3 గంటలకు పైనే నిడివి ఉండే అవకాశం ఉందని వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం శంకర్ ఈ నిడివి ని కూడా తగ్గించే పనిలో ఉన్నారట.

## ప్రభాస్ సినిమా పై క్రేజీ డైరెక్టర్ సంచలన కామెంట్స్!



రెబల్ స్టార్ ప్రభాస్ కోసం 'అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్' దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఓ కథ రాస్తున్న సంగతి తెలిసిందే. ఒక బాలీవుడ్ పోర్టల్‌కి తన తాజా ఇంటర్వ్యూలో సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ.. ప్రభాస్‌తో తాను చేయబోయే తర్వాత చిత్రం పై ఎన్ని అంచనాల ఉన్నాయో తనకు తెలుసు అని సందీప్ వెల్లడించాడు. అందుకే, తను ప్రభాస్ కోసం బలమైన మరియు ప్రతిష్టాత్మకమైన స్క్రిప్ట్ ను రాస్తున్నాను అని సందీప్ రెడ్డి వంగా చెప్పారు. గతంలో కూడా ప్రభాస్ తో చేయబోయే సినిమా గురించి సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ.. 'ప్రభాస్ తో 'రా అండ్ పవర్‌ఫుల్ యాక్షన్ సినిమా చేయాలనే తన ఉద్దేశాన్ని సందీప్ వెల్లడించాడు. ఇప్పుడు, కూడా ప్రభాస్ కోసం పవర్ ఫుల్ యాక్షన్ ప్యాక్డ్ స్క్రిప్ట్ రాస్తున్నట్లు సందీప్ రెడ్డి తెలియజేశాడు. మరి ప్రభాస్‌ని అలాంటి సెటప్‌లో చూస్తే తప్పకుండా రిఫ్రెష్‌గా ఉంటుంది. ఈ సినిమా కోసం ప్రభాస్ అభిమానులు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB — SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989